విశాలాంధ్ర పార్వతీపురం మన్యం

పేదల ఆకలి తీర్చేందుకే అన్న క్యాంటీన్

ఆకస్మిక తనిఖీలో కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ వెల్లడి

విశాలాంధ్ర-బెలగాం: నాణ్యమైన ఆహారంతో నిరుపేదల ఆకలిని తీర్చేందుకే అన్న క్యాంటీన్లను నెలకొల్పినట్లు జిల్లా కలెక్టర్ ఎ. శ్యామ్ ప్రసాద్ పేర్కొన్నారు. కలెక్టర్ కార్యాలయం వద్ద గల అన్న క్యాంటీన్ను కలెక్టర్ బుధవారం ఆకస్మిక తనిఖీ చేసి అక్కడి పరిసరాలు, ఇతర ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం ఒక సామాన్యుని మాదిరిగా లైనులో నిలబడి స్వయంగా టోకెన్ తీసుకొని, అన్న క్యాంటీన్ లో తయారైన ఆహారాన్ని రుచి చూసారు. ఈ క్రమంలో అక్కడికి విచ్చేసిన పేదలతో కలెక్టర్ ముచ్చటిస్తూ ఆహారం నాణ్యత, పరిసరాల పరిశుభ్రత పట్ల వివరాలు అడిగి తెలుసుకున్నారు. కేవలం ఐదు రూపాయలకే ప్రభుత్వం నాణ్యమైన ఆహారాన్ని అందిస్తుందని తెలిపారు. పేదల కడుపు నింపేందుకు నాణ్యమైన ఆహారాన్ని ప్రభుత్వం మూడు పూటల అందించేలా చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. జిల్లాలో పార్వతీపురం, పాలకొండ ప్రాంతాల్లో అన్న క్యాంటీన్లు ఉన్నాయని, ఒక రోజుకు ఒక వ్యక్తికి ఆహారం అందించడానికి రూ.90లు ఖర్చు కాగా, పేదల కొరకు కేవలం రూ.15లకే ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. మిగిలిన మొత్తాన్ని ప్రభుత్వం రాయితీ ఇస్తున్నట్లు కలెక్టర్ వివరించారు. పేదల కోసం ఏర్పాటైన అన్న క్యాంటీన్లను ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచిస్తూ అన్న క్యాంటిన్ ఆహారం పట్ల కలెక్టర్ సంతృప్తిని వ్యక్తం చేసారు. ఈ పర్యటనలో మునిసిపల్ కమిషనర్ సి.హెచ్. వెంకటేశ్వర్లు ఇతర అధికారులు పాల్గొన్నారు.

మూడు టన్నుల పిడిఎస్ బియ్యం పట్టివేత

విశాలాంధ్ర-సాలూరు: మున్సిపాలిటీ లోని పెద్ద బజారులో బియ్యం వ్యాపారం చేస్తున్న బుడ్డేపు సురేష్ వద్ద ప్రభుత్వం పేద ప్రజలకు అందిస్తున్న బియ్యం(పిడిఎస్ రైస్)అక్రమంగా నిల్వ ఉంచగా బుధవారం ఉదయం పట్టణ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు సిఐ అప్పలనాయుడు అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. తమకందిన సమాచారం మేరకు ఈ రోజు ఉదయం తన సిబ్బందితో సురేష్ షాపు వద్దకు వెళ్లి పరిశీలించగా మూడు వేల 250కిలోల పిడిఎస్ రైస్ అక్రమంగా నిల్వ ఉంచినట్లు గుర్తించామన్నారు. ఈ విషయమై ప్రశ్నించగా చుట్టు ప్రక్కల గ్రామాల్లో తక్కువ ధరకు కొనుగోలు చేసి ఎక్కువ ధరకు అమ్ముతామని చెప్పడాన్నారు. దీనితో సదరు బియ్యాన్ని స్వాధీనం చేసుకొని సివిల్ సప్లై డిటికి అప్పగించామన్నారు.

రైతులు 15లోగా పంటలకు బీమా చేసుకోవాలి

శ్రీనివాసరావు

విశాలాంధ్ర-కొమరాడ: ఈనెల 15వ తేదీలోగా రైతులు పండించిన పంటలకు బీమా చేసుకోవాలని బుధవారం గంగిరేగివలస పొలం పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా రైతు శిక్షణ కేంద్రం వ్యవసాయ సహాయ సంచాలకులు ఆర్ శ్రీనివాసరావు కురుపాం వ్యవసాయ సహాయ సంచాలకులు ఆర్ అన్నపూర్ణ రైతులతో మాట్లాడుతూ ప్రధానమంత్రి పసల బీమా యోజన రైతులకు ఎంత ఉపయోగపడుతుందని మొక్కజొన్నకు ఎకరానికి 330 రూపాయలు బీమా చేసుకోవాలని వారికి ఎకరానికి 800 రూపాయలు బీమా చేసుకోవాలి వాతావరణ కి ఆధారపడే పంటలు ప్రతి ఎకరానుకు 1923 రూపాయలు అరటికి 3036 బీమా చేసుకోవాలని రైతులందరూ ప్రకృతి వ్యవసాయం పై దక్షిణ సాధించాలని రైతు వ్యవసాయం చేసే పొలంలో ఒక 25 సెంట్లు ప్రకృతి వ్యవసాయం తప్పనిసరిగా చేయాలనే రానున్న కాలంలో ప్రకృతి వ్యవసాయం పై ఆధారపడే అవసరం ఉంటుందని కూరగాయలు పండించిన రైతులు ఎక్కువ మందులు వాడకుండా తక్కువ ఎరువులు ఓడించుకు ప్రయత్నం చేయాలన్నారు పండించిన రైతులందరూ నారుమడుల్లో జాగ్రత్తగా పాటించాలని అన్నారు ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సిహెచ్ ప్రసాద్ ఎంపీఈఓ భవాని రైతులు పాల్గొన్నారు.

వెంగళరాయ సాగర్ ఆనకట్ట పూడికతీత పనులు ప్రారంభం

విశాలాంధ్ర-సీతానగరం: శాసన సభ్యులు బోనెల విజయ్ చంద్ర ఆదేశాలమేరకు వెంగళరాయ సాగర్ ఆనకట్ట కాలువ వద్ద పూడిక తీతలు ప్రారంభం అయ్యాయి. గత ప్రభుత్వంలో వెంగళరాయ సాగర్ పూడికలు తీయకపోవడంవలన రైతుల వ్యవసాయానికి చాలా ఇబ్బందికి గురి అయ్యేవారమని, ఎమ్మెల్యే చొరవతో పనులు జరుగుతుండటంవల్లవ్యవసాయం కూడా మెరుగుపడుతుందని రైతులు తెలిపారు.వెంగళరాయ సాగర్ పూడికలు పనులు జరగడంతో గ్రామస్తులు, రైతులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో లచ్చయ్యపేట మాజీ సర్పంచ్ వంజరాపు గుంపస్వామి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

గోరపాడు లో ఏనుగులు సంచారం

విశాలాంధ్ర-సీతంపేట: చిన్నబగ్గ పంచాయతీ గోరపాడు కొండల్లో ఏనుగులు సంచారం చేస్తూ గిరిజనుల పంటించిన ఆటవీ పంటలు నాశనం చేస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్నాయి అని ఆవేదన వ్యక్తం చేశారు.. ఏనుగుల వలన ఎటువంటి ప్రమాదాలు జరగకుండా అవగాహన కల్పించడం జరిగింది అని అటవీ శాఖ బీటు అధికారి దాలినాయుడు తెలిపారు.

నర్సిపురం హైస్కూల్ అదనపుతరగతి గదులను ప్రారంభించిన ఎమ్మెల్యే విజయ్‌చంద్ర

విశాలాంధ్ర-పార్వతీపురం: పార్వతీపురం మండలం నర్సి పురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నూతనంగా నిర్మించిన అదనపు తరగతి గదులను ఎమ్మెల్యే బోనెల విజయ్‌చంద్ర బుధవారం ఉదయం ప్రారంభించారు. విద్యాశాఖ అధికారులు, పాఠశాల ఉపాధ్యాయులతో కలిసి నూతన గదులను ప్రారంభించిన ఎమ్మెల్యే సిబ్బందితో మాట్లాడి పాఠశాలలో సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. అవసరమైన వసతుల కల్పనకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఇదే పాఠశాలలో తాను చదువుకున్నానని ఈ పాఠశాలను జిల్లాలోనే నెంబర్ వన్ గా తీర్చిదిద్దేందుకు అన్ని రకాలుగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. పాఠశాలకు అవసరమైన పనుల గురించి నివేదికను ఉపాధ్యాయులను కోరినట్లు వెల్లడించిన ఎమ్మెల్యే వాటిని సాధించి ఉన్నతంగా తీర్చి దిద్దుతానన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని విద్యాబోధన సక్రమంగా చూసుకోవాలని ఉపాధ్యా యులను నిర్దేశించారు. కాగా గురువారం జన్మదినోత్సవం జరుపుకోనున్న ఎమ్మెల్యే విజయ్ చంద్రకు హైస్కూలు ఉపాధ్యాయులు, విద్యార్థులు, స్థానిక టిడిపి నాయకులు ముందస్తుగా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. శాలువాతో సత్కరించి మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించాలంటూ ఎమ్మెల్యేకు అభినందనలు తెలియజేశారు.

మున్సిపాలిటీ లో బాబు షూరిటీ- మోసం గ్యారంటీ....

విశాలాంధ్ర-సాలూరు: ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకు వెళ్ళాలని వైకాపా అధినాయకత్వం పిలుపుమేరకు మున్సిపాలిటీ లోని రామాకాలనీ లో బుధవారం బాబు షూరిటీ-మోసం గ్యారంటీ కార్యక్రమాన్ని వైసీపీ నాయకులు ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మాజీ ఉపముఖ్యమంత్రి పీడిక రాజన్నదొర ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముందుగా కాలనీలో ఉన్న ఆంజనేయ స్వామి గుడిలో పూజలు నిర్వహించారు.అనంతరం ప్రతి గడపకు వెళ్లి ప్రభుత్వ వైఫల్యాలను వివరించారు. ఎన్నికల ముందు కూటమి పార్టీలు ప్రచారం లో బాబు షూరిటీ - భవిష్యత్ గ్యారంటీ అని చెబుతూ సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తామని హామీలు గుప్పించారన్నారు. అధికారం లోకి వచ్చాక అమలుచేయడంలేదంటూ ముఖం చాటేస్తూ ప్రజలను విధిలంగా మోసం చేస్తున్నారో వివరిస్తున్నామన్నారు. 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పారని...అడ్డగోలు హామీలతో అధికారంలోకి వచ్చిందన్నారు.కూటమి ప్రభుత్వం ప్రజలకు చేస్తున్న ప్రతీ గడపకు తీసుకువెళ్లాలని తెలిపారు.ఈ కార్యక్రమం లో ఆయనతో పాటు రామాకాలనీ పార్టీ కార్యకర్తలు,పట్టణ నాయకులు పాల్గొన్నారు.

సిపిఐ పార్వతీపురం మన్యం జిల్లా ద్వితీయ మహాసభలను జయప్రదం చేయండి...

జిల్లా కార్యదర్శి కూరంగి మన్మధరావు...

విశాలాంధ్ర-పాలకొండ : భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ పార్వతీపురం మన్యం జిల్లా ద్వితీయ మహాసభలు పాలకొండ పట్టణంలో ఆగస్టు 8-9 తేదీలలో జరుపుటకు జిల్లా సమితి నిర్ణయించిందని జిల్లా కార్యదర్శి కూరంగి మన్మధరావు బుధవారం స్థానిక ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాకు తెలియజేశారు. పార్వతీపురం మన్యం జిల్లా సమితి కార్యవర్గ సమావేశం అనగా మంగళవారం నాడు సిపిఐ పార్టీ నియోజకవర్గ బాధ్యులు బుడితి అప్పలనాయుడు అధ్యక్షతన పాలకొండ పట్నంలో సమావేశం జరిగింది. జిల్లా నిర్మాణ బాధ్యులు గుజ్జల ఈశ్వరయ్య మరియు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి. కామేశ్వరరావు సమక్షంలో జరిగిన సమావేశంలో జిల్లా సమితి,కార్యవర్గ సభ్యులు హాజరై పార్టీ గత మూడేళ్లుగా జిల్లాలో పేద,బడుగు బలహీన వర్గాలవక్షాన,కార్మికులు,రైతుల పక్షాన సమస్యల పరిష్కారం కోసం,నిరంతరం పోరాడుతూ పనిచేస్తున్న పార్టీ సిపిఐ అని తెలిపారు.ఈ సందర్భంగా ప్రజల పక్షంగా నిలబడుతున్న పార్టీ మహాసభలు పాలకొండలో జరుపుటకు జిల్లా కార్యవర్గం,సమితి నిర్ణయించింది ఈరోజు అనగా బుధవారం పాలకొండ లో జరిగిన విలేకరుల సమావేశంలో కార్యదర్శి మన్మధరావు వివరించారు. జిల్లా ద్వితీయ మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ ఆహ్వాన సంఘం గౌరవ అధ్యక్షులు సీనియర్ న్యాయవాది పార్టీ జిల్లా సమితి సభ్యులు ఉత్తరావల్లి మురళి మోహన్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి అప్పలనాయుడు మాట్లాడుతూ ఈ జిల్లాలో జిల్లా మామిడి రైతులు,సాగునీటి ప్రాజెక్టులు,రైతుల వద్ద ఉన్న ధాన్యం ప్రభుత్వమే కొనుగోలు చేయాలని కోరుతూ ఉద్యోగ,కార్మిక,కర్షకుల,పేదల పక్షాన అనేక ఉద్యమాలు చేసామని చేస్తున్నామని గుర్తు చేశారు. మూడేళ్లకు ఒకసారి జరుగుతున్న జిల్లా ద్వితీయ మహాసభలను జయప్రదం చేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. జిల్లా సమితి లో పాల్గొన్నవారు తోట జీవన,ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ యుగంధర్,ఈవీ నాయుడు,గురుగుబిల్లి సూరయ్య,బింగారు గోవి నాయుడు,ద్వారపూడి అప్పలనాయుడు,ప్రసాద్, దుర్గారావు,మోహన్ సిపిఐ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

మోడీ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతిఘటిద్దాం

విశాలాంధ్ర-సీతానగరం: కేంద్రంలో బిజెపి మూడవసారి అధికారం చేపట్టిన తర్వాత మోడీ కార్మిక చట్టాలన్నింటిని రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్ లను తీసుకొస్తున్నారని వాటిని అమలు చేస్తే కనీసం కార్మికులు తమ సమస్యలపై నిరసన కూడా తెలియజేసే అవకాశం కోల్పోతారని సీటు, సీఐఎం, అంగన్వాడి కార్యకర్తలు, మధ్యాహ్నం భోజన కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు వామపక్షాలు, ఇతర సంఘాలకు చెందిన వారంతా ఆందోళన వ్యక్తం చేశారు. బుధవారం కేంద్ర కార్మిక సంఘాల పిలుపుమేరకు సార్వత్రిక సమ్మెలో భాగంగా జిల్లా ఆసుపత్రి వద్ద, మార్కెట్ యార్డ్ వద్ద నిరసన ప్రదర్శనలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే దేశంలో కనీస వేతనాలు అమలు కాక, ఉద్యోగ భద్రత లేక కార్మికులు, ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని వీరి సమస్యలపై నిరసన తెలుపుకునే అవకాశం కూడా కోల్పోతారని, ఇది ఒకరకంగా దేశంలో నిరంకుశ విధానాలను అవలంబించడమేనని ఆందోళన వ్యక్తం చేశారు. కార్పొరేట్లకు పెట్టుబడిదారులకు లాభాలు చేకూర్చే విధంగా కార్మికుల యొక్క శ్రమ శక్తిని దోపిడీ చేసే పని గంటలు పెంచే విధంగా చర్యలు చేపడితే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆయా సంఘాలకు చెందిన నాయకులు పాల్గొన్నారు.

ఎబిటియుసి జిల్లా కార్యదర్శి ఆర్వీఎస్ కుమార్ ఆధ్వర్యంలో....

విశాలాంధ్ర-బెలగాం : కేంద్రంలో బిజెపి మూడవసారి అధికారం చేపట్టిన తర్వాత మోడీ కార్మిక చట్టాలన్నింటిని రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్ లు తీసుకొస్తున్నారని, లేబర్ కోడ్లు అమలుచేస్తే కనీసం కార్మికులు తమ సమస్యలపై నిరసన కూడా తెలియజేసే అవకాశం కోల్పోతారని ఏఐటియుసి పార్వతీపురం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్వీఎస్ కుమార్ ఆందోళన వ్యక్తం చేశారు. బుధవారం కేంద్ర కార్మిక సంఘాల పిలుపుమేరకు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా జిల్లా ఆసుపత్రి వద్ద, మార్కెట్ యార్డ్ వద్ద నిరసన ప్రదర్శనలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే దేశంలో కనీస వేతనాలు అమలుకాక, ఉద్యోగ భద్రత లేక కార్మికులు, ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని వీరి సమస్యలపై నిరసన తెలుపుకునే అవకాశం కూడా కోల్పోతారని, ఇది ఒకరకంగా దేశంలో నిరంకుశ విధానాలను అవలంబించడమేనని ఆందోళన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు సింహాద్రి దుర్గారావు, నాయకులు ఈ.వి నాయుడు, రాగోలు దుర్గాప్రసాద్, కుమారమ్మ, శంకర్రావు, హమాలీలు, హాస్పిటల్ శానిటేషన్ సూపర్వైజర్లు, శానిటేషన్ సిబ్బంది, సెక్యూరిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మంచం పట్టిన మన్యం

జ్వర బాధితులతో ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రులు

విశాలాంధ్ర-రంపచోడవరం : అల్లూరి జిల్లా ఏజెన్సీ ని విష జ్వరాలు వణికిస్తున్నాయి. రంపచోడవరం ఏరియా ఆసుపత్రి విష జ్వరాలు బారిన పడిన రోగుల తో కిట కిట లాడుతుంది. మలేరియా టైఫాయిడ్ , డెంగు జ్వరాలు తో మన్యం వణికి పోతుంది. చిన్న పెద్ద తేడా లేకుండా అందరూ జ్వరాలు తో బాధ పడుతున్నారు. జిల్లా మలేరియా అధికారి కార్యాలయం రంపచోడవరం లో నే ఉన్నా దోమలు నియంత్రణ లో ఆ శాఖ అధికారులు మాత్రం పూర్తిగా విఫలం చెందారు. రెక్క ల లో మాత్రమే ఫాగింగ్ చేసినట్లు చెప్పుకుంటున్నారు తప్ప ఎక్కడా దోమలు నివారణ మందులు పిచికారి చేయలేదని పలువురు బాహటం గా నే విమర్శలు చేస్తున్నారు. ఇటీవల ఐటీడీఎ పి ఓ డ్రోన్ సహాయం తో దోమలు నియంత్రణ చేపట్టనున్నట్లు పైలెట్ ప్రాజెక్ట్ గా రంపచోడవరం కాలువ లో ట్రయిల్ రన్ వేశారు. క్షేత్ర స్థాయి లో ఫలితాలు రావాలంటే చాలా సమయం పడుతుంది. ఈ లోగా గిరిజనం విష జ్వరాలు తో సహవాసం చేయాల్సిన పరిస్థితి. ఏజెన్సీ లో గిరిజనులు జ్వరం వస్తే ఎక్కువ గా ప్రవేటు వైద్యం (ఆర్ ఎంపీ) పై నే ఆధారపడతారు. ఇదే అదనుగా వీరు ఎల్లో బిల్ల్ లని , మందులు , ఫీజుల రూపం లో భారీ గా గుంజుతూ జేబులు గుల్ల చేస్తున్నారు. గర్భిణీలకు ప్రత్యేక వైద్య పరీక్షల

ప్రతి చిన్నారికి ఆధార్ నమోదు

ఐటిడిఏ ఇంచార్జి పి ఓ, జెసి డా. ఎం. జె. అభిషేక్ గౌడ

విశాలాంధ్ర బ్యూరో-పాడేరు: ప్రతి చిన్నారి తప్పని సరిగా ఆధార్ నమోదు చేయాలని ఐటిడి ఏ ఇంచార్జి ప్రాజెక్టు అధికారి, జాయింట్ కలెక్టర్ డా. ఎం.జె. అభిషేక్ గౌడ ఆదేశించారు. బుధవారం ఐటిడి ఏ కార్యాలయంలో గ్రామ వార్డు సచివాలయం, ఐసిడి ఎస్, పి ఎం యు అధికారులతో చిన్నారులకు ఆధార్, జనన ధృవీ కరణ పత్రాలు జారీ పై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐటిడి ఏ పరిధిలో 4765 మంది పిల్లలకు ఆధార్ కార్డులు, 3484 మందికి జనన ధృవీ కరణ పత్రాలు లేవన్నారు. ఈనెలాఖరు లోగా ఆధార్ లేని చిన్నారులకు ఆధార్ జారీ చేయాలని సూచించారు. జనన ధృవీకరణ పత్రాలు జారీ కి సచివాలయం కార్యదర్శి, వి ఆర్ ఓ, ఆర్ ఐ, తాహశీల్దారులు సమన్వయంతో జనన ధృ వీకరణ ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు. ఆధార్ నమోదుకు ప్రభుత్వం నిర్దేశించిన మేరకు డబ్బులు చెల్లించాలని, మధ్య వర్తులు డబ్బులు చెల్లించకూడదన్నారు. ఈ సమావేశంలో ఐటిడి ఏ సహాయ ప్రాజెక్టు అధికారి సహా పలువురు అధికారులు పాల్గొన్నారు.

పంచాయతీ బిల్డింగ్ శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే జయకృష్ణ

విశాలాంధ్ర-వీరఘట్టం. మండలంలోని కంబర వలస గ్రామంలో బుధవారం పాలకొండ నియోజకవర్గ శాసనసభ్యులు నిమ్మక జయ కృష్ణ పంచాయతీ బిల్డింగును శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో కూటమి నాయకులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

రహదారుల నిర్మాణాలు వేగవంతం చేయండి

ఐటిడి ఏ ఇంచార్జి పిఓ

జెసి డా. ఎం. జె. అభిషేక్ గౌడ

కొత్తూరు నుండి సారుబయలు వరకు

విశాలాంధ్ర-జి.మాడుగుల: రహదారుల నిర్మాణాలు శర వేగంగా పూర్తి చేయాలని ఐటిడి ఏ పిఓ, జాయింట్ కలెక్టర్ డా. ఎం. జె. అభిషేక్ గౌడ ఆదేశించారు. బుధవారం జి. మాడుగుల మండలంలో వర్షంలోనే వివిధ పనులను పరిశీలించారు. మండలంలో రూ. 440 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న తారు రోడ్ల పనులను బుధవారం తనిఖీ చేసారు. రహదారుల నిర్మాణాలలో తగిన నాణ్యతలు పాటించాలని ఆదేశించారు. ఈనెలాఖరు నాటికి రోడ్ల నిర్మాణాలు పూర్తి చేయాలని సూచించారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పాలకొండ నుండి రూడబయలు గ్రామం వరకు రూ.120 లక్షలతో 2.5 కిలో మీటర్ల రోడ్డు, కోరాపల్లి నుండి పెద కొండ గ్రామం వరకు రూ.140 లక్షలతో 2.6 కిలో మీటర్ల రోడ్డు పనులు, పెద రూ.80 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న రోడ్డు పనులు, కుడ్డంగి జంక్షన్ నుండి మునికర్ల తోగు గ్రామం వరకు రూ.100 లక్షలతో నిర్మిస్తున్న రోడ్డు పనులను పరిశీలించారు. రహదారి నిర్మాణానికి నాణ్యమైన మెటీరియల్ ఉపయోగించాలన్ని సూచించారు. నిర్మాణపు పనులను ఇంజనీరింగ్ అధికారులు నిరంతరం పర్య వేక్షించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ ఇ ఇ జి. డేవిడ్ రాజు, ఎ ఇ ఇ బి. దుర్గా ప్రసాద్

గర్భిణీలకు సేవలు అందిస్తున్న మాతృభూమి సేవాసంఘం

విశాలాంధ్ర-అనంతగిరి : ప్రతి నెల 9వ తేదీన అల్లూరి సీతారామ రాజు జిల్లా అనంతగిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే గర్భిణి స్త్రీ లకు మాతృభూమి సేవ సంఘం వ్యవస్థాపకుడు ఇప్పలవలస గోపాల రావు, నగేష్ ఆధ్వర్యంలో పౌష్టికాహారం అందజేయడం అభినందనీయమని లోక్ సత్తాపార్టీ రాష్ట్ర అధ్యక్షుడు భీశెట్టి బాబ్జి అన్నారు. మంగళవారం మాతృభూమి సేవా సంఘం ఆధ్వర్యంలో జరుగుతున్న అన్నదాన కార్యక్రమంలో ఆయన పాల్గొని దాతలు తో సమావేశమై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా భీశెట్టి మాట్లాడుతూ పిహెచ్‌సిలో గర్భిణీలకు మంచి వైద్యం అందుతుందని ముఖ్యంగా డాక్టర్ జ్ఞానేశ్వరి, డాక్టర్ బేబీ జాహ్నవి లు మంచి సేవలు అందిస్తున్నారని సిబ్బంది కూడా ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందిస్తున్నారని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ముఖ్యంగా గిరిజనులకు ప్రతి సంక్షేమ పథకాలు అందాలంటే ఉద్యోగులు నిబద్ధతతో పని చెయ్యాలని హితవుపలికారు, విజయనగరం జిల్లా పౌర వేదిక ఉపాధ్యక్షుడు పిడకల ప్రభాకరరావు మాట్లాడుతూ మహిళలు తమకు అందుతున్న వైద్యం పట్ల సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు,ఆసుపత్రి పరిశుభ్రంగా ఉందని స్వచ్ఛంద సంస్థ మాతృభూమి సేవా సంఘం సభ్యులు గర్భిణీ స్త్రీల పట్ల అంకితభావంతో సేవలు చెయ్యడాన్ని అభినందించారు ఈ కార్యక్రమంలో భాస్కర్ రావు ఉదయ్ డానియల్ ఆశవర్కర్లు పాల్గొన్నారు.

10 మూడు లక్షలతో 82 మీటర్ల సీసీ రోడ్డు నిర్మాణం

విశాలాంధ్ర-కొయ్యూరు: ప్రజలు మనకు ఇచ్చిన అవకాశాన్ని అభివృద్ధి రూపంలో చూపినప్పుడే పదవికి సార్థకత ఉంటుందని సర్పంచ్ చిన్న తల్లి రాజుబాబు అన్నారు బుధవారం మండలంలోని ఎం మాకవరం పంచాయతీ పెట్టెలలో సుమారు 3 లక్షల రూపాయలు ట్రైబల్ వెల్ఫేర్ నిధులతో 82 మీటర్లు సిమెంట్ రహదారులను ప్రారంభించారు ఈ సందర్భంగా ప్రెసిడెంట్ చింతల్లి రాజుబాబు మాట్లాడుతూ తన పదవీకాలంలో పంచాయతీ పరిధిలోని నాలుగు గ్రామాలలో త్రాగు సాగునీటితోపాటు చెక్ డాములు మరమ్మతులు విద్యుత్ దీపాలు శానిటేషన్ డ్రైనేజ్ పనులు చేయటం జరిగిందన్నారు ప్రజలు తనతో సహకరించినత కాలం అధికారులతో పోరాడైన పంచాయతీని మరింత అభివృద్ధి చేస్తానన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ పాడుగు రత్నం మాజీ సర్పంచ్ పాడుగు సూరిబాబు జీలుగు అచ్చిరాజు ధన్యం రాజు కనకరాజు బంటు పెంటయ్య ఉప సర్పంచ్ సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

ఇందుకూరుపేట లో ఉచిత మెగా వైద్య శిబిరం

విశాలాంధ్ర-దేవీపట్నం: మండలం లోని ఇందు కూరుపేట గ్రామంలో గోకవరం ఆదిత్య మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ వారి చే ఉచిత మెగా వైద్య శిబిరం జరిగింది. హాస్పిటల్ చైర్మన్ నామ శ్రీనివాస్, ఎండి ప్రసాద్ ఆధ్వర్యంలో ఎంపీపీ కుంజం మురళి,జెడ్పిటిసి శీరసం సత్యవేణి పెద్ద అబ్బు లు, సర్పంచ్ కారం కృష్ణబాబు సహాయ సహకారాలతో గర్భిణీ లకు ఉచిత ఓపి మరియు స్కానింగ్ వైద్యాధికారిని డాక్టర్ భారతి (గైనకాలజిస్ట్) నిర్వహించారు. ఉచిత పరీక్షలు మరియు గర్భిణీ స్త్రీలకు మల్టీ విటమిన్ టాబ్లెట్లు ప్రోటీన్ పౌడర్లు ఉచితంగా అందజేయడం జరిగింది. కార్యక్రమం అనంతరం కందుల బాబ్జి మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలకు ఎండి గైనకాలజిస్ట్, ఎండి పీడియాట్రిక్,ఆర్థోపెడిక్ సర్జన్, జనరల్ మెడిసిన్, జనరల్ సర్జరీ, ల్యాప్రోస్కోపీ సర్జరీ, యూరాలజీ అండ్ సిటీస్ క్రిటికల్ కేర్ 24 గంటలు వైద్య సేవలు అందుబాటులో కలవు అని సుదీర ప్రాంతాలు ఆయన కాకినాడ,రాజమండ్రిలో లభించే వైద్యం మన గోకవరంలో అతి తక్కువ ధరలకు లభిస్తుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో గొర్రెల గంగాధర్(దిన్ని), హాస్పిటల్ డాక్టర్లు మరియు సిబ్బంది గర్భిణీ స్త్రీలు, పరిసర ప్రాంత ప్రజలు పాల్గొన్నారు.

రెండు ద్విచక్ర వాహనాలు ఢీ : నలుగురికి గాయాలు

పరిస్థితి విషమంగా ఉన్న ఇరువురిని నర్సీపట్నం ఏరియా ఆసుపత్రికి తరలింపు

విశాలాంధ్ర-చింతపల్లి: ఎదురెదురుగా వస్తున్న రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొని నలుగురు గాయపడిన సంఘటన బుధవారం అంతర్ల సమీపంలో చోటుచేసుకుంది. ప్రాథమికంగా అందిన సమాచారం ప్రకారం వివరాలిలా ఉన్నాయి. చింతపల్లి వస్తున్న ద్విచక్ర వాహనం చింతపల్లి నుంచి రెంతాడవ వైపు వెళ్తున్న మరో ద్విచక్ర వాహనం ఎదురుగా ఢీకొనడంతో ఆ వాహనాలపై ప్రయాణిస్తున్న నలుగురు వ్యక్తులు గాయపడ్డారు. అటుగా వస్తున్న వాహనదారులు సంఘటనను గమనించి వెంటనే 108 అంబులెన్స్ కు సమాచారం ఇవ్వడంతో హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకున్న 108 వాహనం లో క్షతగాత్రులను స్థానిక ఏరియా ఆసుపత్రికి తరలించారు. స్థానిక ఆసుపత్రి వైద్యురాలు డాక్టర్ లావణ్య క్షతగాత్రులకు ప్రథమ చికిత్స అందించి వారిలో ఇరువురి పరిస్థితి విషమంగా ఉండడంతో నర్సీపట్నం ఏరియా ఆసుపత్రికి తరలించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

సార్వత్రిక సమ్మె విజయవంతం

మూతబడిన చాపరాయి జలపాతం

విశాలాంధ్ర-డుంబ్రిగుడ: కేంద్ర ప్రభుత్వం నూతనంగా తీసు కొచ్చిన కార్మిక వ్యతిరేక చట్టాలను లేబర్ కోడ్ విధానాన్ని రద్దు చేసి కార్మికులకు కనీస వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ మండలంలో సిఐటియు ఆధ్వర్యంలో చేపట్టిన కార్మికుల సమ్మె బుధవారం సాయంత్రం అయింది. మండల కేంద్రంలో అంగన్వాడి కార్మికులు, ఆశ కార్యకర్తలు, వివో లు, సహకార బ్యాంక్ సిబ్బంది, వీఆర్ఏలు, టూరిజం కార్మికులు తోపాటు వివిధ శాఖల పని చేస్తున్న కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని భారీ ర్యాలీ చేపట్టారు. మూడు రోడ్ల జంక్షన్ నుంచి బిఎస్ఎన్ఎల్ టవర్ మీదుగా తాసిల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. పర్యాటక కేంద్రం చాపరాయి జలపాతం మూతబడింది. ఈ సందర్భంగా మహిళా క్రామిక సంఘం జిల్లా నాయకులు వి విజయ, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్ బి పోతురాజు మాట్లాడుతూ లేబర్ కోడ్ విధానం వల్ల కార్మికులు తీవ్రంగా నష్టపోతారని చెప్పారు. పెరిగిన వనిగంటలకు తగ్గించి కనీస వేతనాలు చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారానికి కార్మికులు ఐక్యంగా పోరాట చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు పి సురేష్ కుమార్, సత్యనారాయణ, అంగన్వాడి సంఘం మండల అధ్యక్షురాలు కె కొండమ్మ, వి వి ఓ సంఘం అధ్యక్షుడు భాస్కరరావు, ఆశా అధ్యక్షురాలు సన్నమ్మ,అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.

లేబర్ కోడ్ రద్దు చేయాలని అనంతగిరి లో భారీ ర్యాలీ, మానహారం...

విశాలాంధ్ర-అనంతగిరి : బుధవారం అనంతగిరి లో సిఐటియు ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ సెంటర్ మానవహారం చేసారు ఈ సందర్భంగా సిఐటియు మండల కన్వీనర్ కిల్లో సొమనాయి సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కళావతి మంజుల మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకొచ్చిన 4 లేబర్ కోడ్ లు రద్దు చేయాలని డిమాండ్ చేసారు అంగన్వాడీ ఆశావర్కర్లకు వీఆర్ఏలకు జెజేపీ ఏమిటెర్లకు కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని డిమాండ్ భవిష్యత్తులో పోరాటం ఉదృతం చేస్తామని హెచ్చరించారు ఈకార్యక్రమంలో గిరిజన సంఘం మండల నాయకులు సోమెల నాగులు కొర్రా లక్ష్మీ చిలకమ్మ సుమిత్ర మహేష్ ఐకేపీ యూనియన్ నాయకులు హరి దిలీప్ వసంత చిన్న గంగులు యూటిఎఫ్ జిల్లా అధ్యక్షులు పూడి దేముడు అంగన్వాడీ ఆశా వర్కర్లు వీఆర్ఏలు జెజెపి సిబ్బంది ఎలక్ట్రికల్ లైన్ మెన్లు తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర
పేజి: 2
అల్లూరి సీతారామరాజు
పార్వతీపురం మన్యం
గురువారం 10, జూలై 2025

ఆన్లైన్లో విద్యార్థుల, ఉపాధ్యాయుల హాజరుకై అగచాట్లు

- విద్య బోధించేసమయం వృథా
- ఆవేదన వ్యక్తం చేస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులు.

విశాలాంధ్ర-డుంబ్రిగుడ: మండల వ్యాప్తంగా ఉన్న ఉపాధ్యాయులు విద్యార్థుల, ఉపాధ్యాయుల హాజరుకై ఆన్లైన్ లో అగచాట్లు పడుతున్నారని దీంతో విద్య బోధించే సమయం వృధా అవుతుందని మండల వ్యాప్తంగా ఉన్న ఆయా పాఠశాల విద్యార్థుల తల్లితండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని మారుమూల ప్రాంతాలలో విధులు నిర్వర్తిస్తున్న ఉపాధ్యాయులు పాఠశాలకి సమయానికి వచ్చిన విద్యార్థుల హాజరు పట్టిక ఆన్లైన్ లో వేసేందుకు మారుమూల ప్రాంతంలో సరైన నెట్వర్క్ లేక మరల మండల కేంద్రానికి ఆశ్రయించాల్సిన పరిస్థితి ఏర్పడిందని, దీంతో గంటలు తరబడి వేచి ఉండి ఆన్లైన్ యాప్ ల ద్వారా సమయం అంతా అక్కడి వృధా అవుతుందని ఆయా పాఠశాలల విద్యార్థుల తల్లితండ్రులు వాపోతున్నారు. విద్యార్థులకు పాటలు బోధించే సమయం అంతా వృధా అవ్వడం వల్ల విద్యకు విద్యార్థులు దూర మయ్యే పరిస్థితి ఏర్పడు తుందని ఆయా విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. ఈ విషయంపై రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఆన్లైన్ యాప్ లను కొంత శాతం తగ్గించి పాత పద్ధతులు ద్వారా కొనసాగిస్తే సమయానికి విద్యార్థులకు సమయం వృధా కాకుండా ఉపాధ్యాయులు సరైన విద్యను అందించి మెరుగుపరుస్తారని మండల వ్యాప్తంగా ఉన్న ఆయా పాఠశాలల విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

మాధవి ప్రాథమిక కేంద్రం తనిఖీ చేసిన డిప్యూటీ డి ఎం హెచ్ ఓ కెవిఎస్ పద్మావతి

విశాలాంధ్ర-కొమరాడ: నాగవల్లి ఆవల ఉన్న మాదలింగి ప్రాథమిక ఆరోగ్యంద్రాన్ని మన్యం జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ కె వి ఎస్ పద్మావతి తనిఖీ నిర్వహించారు ముందుగా వలు రికార్డులు పరిశీలించి వైద్య

సిబ్బంది పనితీరుపై ఆరా తీశారు అలాగే రానున్న వర్షాకాలం బట్టి జ్వరాలు మలేరియా డెంగు వంటి వ్యాధుల గురించి అడిగి తెలుసుకున్నారు ప్రాథమిక కేంద్రానికి వచ్చిన రోగులను రికార్డులో నమోదుచేయాలని అలాగే గర్భిణీలు రిజిస్ట్రేషన్ చేయాలని, అబా ఐడి క్రియేట్ చేయాలని సూచించారు అనంతరం ఎం ఎల్ హెచ్ పి కు తగు శిక్షణ ఇచ్చారు అదేవిదంగా ఎన్ సి డి 3.0 సర్వేచేయాలని ఆదేశించారు. సికిల్ సెల్ ఎనీమియా స్కూలు పిల్లలకు పరీక్షలు చేయాలి సికిల్ సెల్ పాజిటివ్ వచ్చిన పిల్లలకు ప్రతి నెల రక్త పరీక్షలు నిర్వహించాలని సూచించారు. కార్యక్రమంలో వైద్య అధికారి డాక్టర్ తనూజ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులు మత్తు పదార్థాలకు బానిస కావొద్దు: సిఐ దుర్గాప్రసాద్

విశాలాంధ్ర-చింతూరు: విద్యార్థులు మత్తుపదార్థాలకు బానిస కావద్దని చింతూరు సి.ఐ తెల్లం. దుర్గాప్రసాద్, ఎస్సై పి.రమేష్ పిలుపునిచ్చారు. ఎర్రంపేట లోని ఏపీ

స్కూలు, కళాశాల విద్యార్థులకు ఈ మేరకు అవగాహన కల్పించారు. విద్యార్థులు గుట్కాలు, గంజాయి, పొగాకు తో తయారయ్యే వస్తువులకు దూరంగా ఉండాలని, అవి వాడితే క్యాన్సర్ బారిన పడతారని తెలిపారు. పాఠశాల, కళాశాలల కు 100 మీటర్ ల వరకు ప్రభుత్వం సేఫ్ జోనుగా ప్రకటించిందని పేర్కొన్నారు. పాఠశాల పరిసర ప్రాంతాల్లోని చిల్లర దుకాణాలు, పాన్ షాపుల్లో, ఎక్కడైనా పొగాకు నిషేధిత వస్తువులైన గుట్కా గంజాయి, సిగరెట్లు తదితర వస్తువులు అమ్మితే కేసులు పెడతామని ఎస్ఐ హెచ్చరించారు. సందర్భంగా ఈగల్ టీమ్ లను ఏర్పాటు చేశారు. ఎర్రంపేటలో ఉన్న పాన్ షాపులను, దుకాణాలను తనిఖీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై తో పాటు, పోలీస్ సిబ్బంది, పాఠశాల,కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

సురక్షిత ప్రసవమే లక్ష్యంగా గర్భిణీలకు వైద్య సేవలందించాలి : డాక్టర్ జగన్మోహన్

విశాలాంధ్ర-కొమరాడ: సురక్షిత ప్రసవమే లక్ష్యంగా గర్భిణీలకు వైద్య సేవలు అందించాలని జిల్లా ఎన్సీడి ప్రోగ్రాం అధికారి డాక్టర్ టి. జగన్ మోహనరావు సూచించారు. కెఆర్బిపురం, కొమరాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రధాన్ మంత్రి సురక్షిత్ మాతృత్వ అభియాన్(పీఎంఎస్ఎంఎ) కార్యక్రమాన్ని బుధవారం ఆయన తనిఖీ చేసారు. గర్భిణీలకు నిర్వహిస్తున్న ఆరోగ్య తనిఖీలు,వైద్య పరీక్షలను మాతా, శిశు సంరక్షణ కార్డుల్లో పరిశీలించారు.ప్రతీ గర్భిణీకి హిమోగ్లోబిన్,బ్లడ్ గ్రూప్, షుగర్,జీడిఎం, థైరాయిడ్, ఈసిజి, హెచ్ఐవి, హెచ్బిఎస్ఎజి పరీక్షలు నిర్వహించి తప్పనిసరిగా నమోదు చేయాలన్నారు.అలాగే గత ప్రసవ కాలంలో నెలకొన్న ఆరోగ్య సమస్యల వివరాలను కూడా నమోదు చేయాలన్నారు.ల్యాబ్ టెక్నిషియన్ గర్భిణీలకు నిర్వహించిన రక్త పరీక్షలను గమనించారు. ప్రతి గర్భిణీకి పూర్తి స్థాయిలో ఆరోగ్య పరీక్షలకు జరిపి హైరిస్క్ సమస్యను ముందుగానే గుర్తించి,వారి ఆరోగ్యాన్ని ప్రత్యేకంగా పర్యవేక్షించాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు. మారుమూల, గిరిశిఖర గ్రామాల గర్భిణీలను ప్రసవ

సమయానికి ముందుగానే గర్భిణీ వసతిగృహాల్లో(వైటీసీ) చేర్చాల న్నారు. అనంతరం డాక్టర్ జగన్ గర్భిణీలతో మాట్లాడి వారికి అందుతున్న వైద్య సేవలపై అడిగి తెలుసుకొని వలు ఆరోగ్య సూచనలు చేశారు.క్రమం తప్పకుండా ఐరన్,కాల్సియం మాత్రలు వేసుకోవాలని, అంగన్వాడీ కేంద్రం నుండి అందజేస్తున్న పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కిల్కారీ సందేశంపై అడిగి తెలుసుకున్నారు.పీహెచ్సిలో ప్రసావాలు జరిగేలా వైద్య సిబ్బంది దృష్టిసారించాలన్నారు. కార్యక్రమంలో వైద్యాధికారులు డా.సిహెచ్ అరుణ్ కుమార్, డా. శిరీష, డా. గణేష్ పట్నాయక్, డెమో వై.యోగేశ్వర రెడ్డి, ఆరోగ్య పర్యవేక్షకులు,వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

లేబర్ కోడ్స్ లను రద్దు చేయాలి, కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలి

అన్నిరంగాల కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి : సీఐటీయూ

విశాలాంధ్ర-చింతూరు: కేంద్రంలో మూడవసారి అధికారంలో వచ్చిన బిజెపి ప్రభుత్వం కార్మికు చట్టాలను రద్దు చేయాలని ఉద్దేశంతో ముందుకు వెళు తుంది. కావున కేంద్రంలో ఉన్న దాదాపు 11 కార్మిక సంఘాల ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా సమ్మె పిలుపునివ్వడం జరిగింది.దాంట్లో భాగంగా చింతూరు మండల కేంద్రంలో సిఐటియు ఆధ్వర్యంలో బుధవారం భారీ ఎత్తున అన్ని రంగాల కార్మికులతో బస్టాండ్లో సభ ఏర్పాటు చేయడం జరిగింది.. ఈ కార్మికుల సమ్మెకి ప్రజా సంఘాలు యుటిఎఫ్ గిరిజన సంఘం మహిళా సంఘం(ఐద్వా) మద్దతు ఇవ్వడం జరిగింది. అనంతరం ఈ సభలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి పండా కృష్ణయ్య గిరిజన సంఘం జిల్లా నాయకులు సీసం సురేష్ సిఐటియూ మండల ప్రధాన కార్యదర్శి పొడియం లక్ష్మణ్ మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి మూడవసారి అధికారంలో వచ్చిన తర్వాత కార్మిక చట్టాలను కాపాడుబోయే కార్మిక చట్టాలను రద్దు చేయాలని ఉందన్నారు. కార్మికులకి వ్యతిరేకంగా నాలుగు లేబర్ కోట్లు తీసుకొచ్చి కార్మికుల మీద వృద్ధాలనే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చూస్తున్నాయి కార్మికుల పట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చాలా దుర్మార్గంగా వ్యవహరిస్తున్నాయని కార్మిక చట్టాలు పటిష్టంగా అమలు చేయాలన్నారు. కార్మిక హక్కులు కాపాడుకోవాలని కార్మికులకి కనీస వేతనం 26,000 ఇవ్వాలని. స్కీం వర్కర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలని. అన్ని రంగాల కార్మికులను ప్రభుత్వ ఉద్యోగాలకు గుర్తించాలని. కార్మికులకు సంక్షేమ పథకాలు అమలు చేయాలని. కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక చర్యలను ఆపాలని. కార్మికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని. ప్రతి ఒక్క కార్మికుల్ని భీమా సౌకర్యాలు కల్పించాలన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక చట్టాలను అమలు చేయాలని. కూటమి ప్రభుత్వం పని గంటలు పెంచుతూ రాష్ట్ర కేబినెట్ తీసుకున్న నిర్ణయం ఉపసరించుకోవాలని. విశాఖ ఉక్కు సహా ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటుకరణ ఆపాలని. కొత్త లేబర్కోడ్ సొమ్ములు ఆపాలని కార్మికులకు మెరుగైన సౌకర్యం కల్పించాలని. అన్ని రంగాలకు కార్మికులకు సంక్షేమ పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ జరుగుతున్న దేశ వ్యాప్త సమ్మెలో భాగంగా చింతూరు బస్టాండ్ లో జరిపిన సభ అనంతరం సెంటర్ వరకు భారీ ర్యాలీగా వెళ్లి అనంతరం సమ్మె ముగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం మండల కార్యదర్శి మొట్టుమ్ రాజయ్య.అధ్యక్షులు కారం నాగేశ్వరావు. కారం సుబ్బారావు.మనోజ్. దిలీప్.మహిళా సంఘం అధ్యక్షులు మడివి శ్రీదేవి.అంగన్వాడీ ప్రాజెక్ట్ కార్యదర్శి నూక రత్నం. ఆశా వర్కర్స్ జిల్లా అధ్యక్షులు రవ్వ వీరమ్మ. వివో ఏ జిల్లా అధ్యక్షులు గొర్రె లక్ష్మయ్య. మధ్యాహ్న భోజన కార్మికులు పుష్ప స్కూల్ శానిటైజర్ వర్కర్ యూనియన్ నాయకులు సురేష్, సుజాత. ఫీల్డ్ అసిస్టెంట్ కుంజా రామరాజు. గ్రామపంచాయతీ మడకం రాములమ్మ . జిసిసి హమాలి స్వామి. ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ శానిటేషన్ వర్కర్లు వివిధ రంగాల కార్మికులు పాల్గొన్నారు.

సమ్మె లో పాల్గొన్న కార్మిక సంఘాలు

విశాలాంధ్ర-వై.రామవరం: కార్మికుల సమస్యల పరిష్కారం కోరుతూ బుధవారం సి ఐటీయు ఆధ్వర్యం లో దేశ వ్యాప్తంగా జరిగిన సార్వత్రిక సమ్మె లో బాగంగా వై.రామవరం లో వలు కార్మిక

సంఘాలు సమ్మె చేపట్టాయి. సిఐటీయు మండల అధ్యక్షురాలు బేబీ రాణి అధ్యక్షతన ర్యాలీ మానవహారం నిర్వహించారు.కేంద్ర ప్రభుత్వం కార్మికులకు నష్టం కలిగించే దుర్మార్గమైన 4 లేబర్ కోడ్లను తీసుకు వచ్చి కార్మికుల పై దాడి చేస్తుందని వాటిని తక్షణమే రద్దు చేయాలని,కనీస వేతనం రూ. 26 వేలు ఇవ్వాలని తదితర డిమాండ్లను వ్యక్తం చేశారు.ఈ సమ్మె లో సి ఐటీయు నాయకులు కంభం శాంతిరాజు, కె.బుల్లమ్మ, మల్లికార్జునరావు,ఆశా,అంగన్వాడీ, మిడ్ డే మీల్ వర్కర్లు పాల్గొన్నారు.

కదంతొక్కిన కార్మికులు ఎరుపెక్కిన రాజవొమ్మంగి

విశాలాంధ్ర-రాజవొమ్మంగి: కేంద్ర కార్మిక సంఘాల పిలుపుమేరకు బుధవారం సిఐటియు ఆధ్వర్యంలో రాజవొమ్మంగిలో కార్మికులు చేపట్టిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె విజయవంతం

అయింది. సార్వత్రిక సమ్మెలో భాగంగా కార్మికులు బుధవారం రాజవొమ్మంగిలో కదం తొక్కారు.కార్మిక ఎర్రజెండాలతో ఎరుపెక్కింది. గ్రామమంతా నిరసనలతో హోరెత్తింది. తొలిత కార్మికులు రాజవొమ్మంగిలో భారీర్యాలీ నిర్వహించారు. రాజవొమ్మంగి అల్లూరి జంక్షన్ వద్ద మానవహారం చేపట్టి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల పట్ల అవలంబిస్తున్న వ్యతిరేక విధానాలపై బిగ్గరగా నినదించారు. అనంతరం స్థానిక ఆర్ అండ్ బి అతిథిగృహం వద్ద జరిగిన బహిరంగ సభలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పి రామరాజు,ప్రజా సంఘాల మండల నాయకులు టి శ్రీను,కె సూరిబాబు కె వెంకటలక్ష్మి,సింగిరెడ్డి అచ్చారావ్ తదితరులు మాట్లాడుతూ స్కీం వర్కర్లైన అంగన్వాడి,ఆశ,మిడ్ డేమీల్ వర్కర్ల కనీస వేతనం అమలు చేయాలని,ఉద్యోగ భద్రత కల్పించాలని,భవన నిర్మాణం కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ రవాణా రంగ కార్మికులు,ఇతర రంగాల కార్మికుల సమస్యల పరిష్కరించాలని,లేబర్ కోడ్ లు రద్దు చేయాలని డిమాండ్ చేశారు,కార్మికుల డిమాండ్ల పరిష్కారం కోసం భవిష్యత్తులో జరిగే ఐక్య ఉద్యమాలకు కార్మికులు సిద్ధపడాలని పిలుపునచ్చారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి, ఆశ, మిడ్డే మీల్స్, విఓఏ,ఎలక్ట్రికల్ కార్పెంటర్,తాపీ మేస్త్రిల,హమాలీ సంఘం,ప్రజాసంఘాల నాయకులు పి ప్రసాద్,ఈ శ్రీను, సీహెచ్ కుమారి, సత్యవతి, వరలక్ష్మి, ఏ అమ్మిరాజు, చంద్రావతి, చంటమ్మ, చినతల్లి, పార్వతి,ఎస్ వీరబాబు, రాజు,మోహన్, నూకరాజు, సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

సార్వత్రిక బంద్ కు మద్దతు గా మానవహారం

విశాలాంధ్ర-రంపచోడవరం : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్లకు నిరసనగా బుధవారం దేశవ్యాప్తంగా జరుగుతున్న సార్వత్రిక సమ్మె లో భాగంగా రంపచోడవరం లో

సిఐటి ఆధ్వర్యంలో స్థానిక సిపిఎం పార్టీ కార్యాలయం నుండి అంబేద్కర్ సెంటర్ ఆర్టీసీ కాంప్లెక్స్ మీదిగా భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ సెంటర్లో మానవహారం ఏర్పాటు చేసి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం పార్టీ కార్యాలయ సమీపంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సిఐటియు రంపచోడవరం జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లపు వెంకట్ మాట్లాడుతూ ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలి. పెంచిన పని గంటలను తక్షణం ఉపసంహరించు కోవాలి.భవన నిర్మాణం, ఆటో, హమాలి తదితర అసంఘిటిత కార్మికులకు సామాజిక భద్రత కల్పించాలి. పాత పెన్షన్ స్కీమ్ ను పునరుద్ధరిం చాలి. కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ కార్మికులను, స్కీమ్ వర్కర్లను రెగ్యులర్ చేయాలి. కార్మికులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి. నూతన విద్యా విధానం- 2020 ను రద్దు చేయాలి. అందరికీ ఉచిత విద్యను అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు రంపచోడవరం అధ్యక్ష కార్యదర్శులు చెల్లాయమ్మ, రామలక్ష్మి, గిరిజన సంఘం నాయకులు తీగల శ్రీను, రైతు కూలీ సంఘం నాయకులు సంగీత, సిఐటియు నాయకులు రామకృష్ణ, సింగారమ్మ, రమణమ్మ, మంగమ్మ, నరసింహ, విజయభాస్కర్, రత్నకుమారి, వీరమని, రాధమ్మ, పోసమ్మ, శ్రీలక్ష్మి, వెంకట్ లక్ష్మి, పుష్ప, దేవి, సింగారమ్మ, బుజ్జమ్మ, సత్యవేణి తదితరులు పాల్గొన్నారు.

మక్కువలో రైతు కూలి సంఘం ఆధ్వర్యంలో నిరసన

విశాలాంధ్ర-మక్కువ: మండలంలో కార్మిక సంఘాలు, రైతు సంఘాల సమన్వయ సమితి పిలుపులో భాగంగా మక్కువ లో రైతు కూలి సంఘం ఆధ్వర్యంలో సార్వత్రిక సమ్మె నిర్వహించబడింది. ఈ సందర్భంగా కర్రల మిల్లు వద్ద నుంచి మెయిన్ రోడ్డు మీదుగా

మార్కెట్లో ర్యాలీ నిర్వహించి నాలుగు రోడ్ల కూడలి వద్ద మానవహారం చేసి నిరసన తెలియజేశారు. అనంతరం రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షులు ఊయక ముత్యాలు మాట్లాడుతూ నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చేటప్పుడు రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తానని హామీ ఇచ్చి తరువాత ఆ రైతుల మెడలకు ఉరితాలు బిగించే విధంగా మూడు నల్ల చట్టాలను తీసుకువచ్చాడని అన్నారు. ఈ చట్టాలకు వ్యతిరేకంగా ఢిల్లీ సరిహద్దుల్లో రైతులు అనేక త్యాగాలు చేసి పోరాడితే చివరికి వాటిని రద్దు చేసుకోవాల్సి వచ్చిందని అప్పుడు కనీస మద్దతు ధర చట్టం తీసుకువస్తానని రాతపూర్వకంగా హామీ ఇచ్చిన నరేంద్ర మోడీ ఆ చట్టాన్ని తీసుకురాకుండా మాట తప్పడని అన్నారు. ఇప్పుడు మరలా ఆ చట్టాలను దొడ్డిదారిన అమలుచేయడానికి ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. అలాగే స్మార్ట్ మీటర్లు బిగింపుతో రైతుల మెడలకు ఉరి తాళ్లు బిగిస్తున్నారని ఈ స్మార్ట్ మీటర్ల బిగింపు కార్పొరేట్ కంపెనీల లాభాల కోసమే అని అన్నారు. మరోవైపు గిరిజనులను అడవుల నుంచి ఖాళీ చేయించి వాటిని కార్పొరేట్లకు కట్టబెట్టడానికి చూస్తున్నారని ఇలాంటి గిరిజన వ్యతిరేక, రైతాంగ వ్యతిరేక విధానాలను ప్రభుత్వం విరమించుకోకపోతే మరోసారి ఢిల్లీ ముట్టడికి వెనుకాడబోమని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమానికి రైతు కూలీ సంఘం నాయకులు ముండంగి ప్రసాద్, మర్రి చెంచు, మర్రి బుగిలమ్మ, తదితరులు అలాగే కార్మికులు, రైతులు, గిరిజనులు ఈ సమ్మెలో పాల్గొని విజయవంతం చేశారు

సీలేరులో సమ్మె విజయవంతం

విశాలాంధ్ర - సీలేరు: దేశవ్యాప్త కార్మిక సమ్మెలో భాగంగా జికెవీధి మండలం సీలేరు సీఐటీయూ నాయకుల ఆధ్వర్యంలో జెన్కో కాంట్రాక్టు కార్మికులు, ఆశ వర్కర్లు, ఇతర కార్మికులు ర్యాలీ చేపట్టారు. రామాలయం సెంటర్ వద్ద గల సిఐటీయు కార్యాలయం నుంచి

మార్కెట్ మీదుగా జెన్కో సూపరిండెంటెంట్ ఇంజనీర్ కార్యాలయం వరకు ర్యాలీ కొనసాగింది. అనంతరం ఎస్ఈకి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు చింతా రాంబాబు, ఎస్కె.సుభాన్, బి.లక్ష్మణ్, టి.విష్ణుకుమార్ రాజు పాల్గొన్నారు.

వాడి వేడిగా మండల సర్వసభ్య సమావేశం

బకాయి పడ్డ ఉపాధి కూలీల నగదు చెల్లించాలి
గత సర్వసభ్య సమావేశాలలో లేవనెత్తిన సమస్యలు పరిష్కరించలేదని అధికారులను నిలదీసిన ప్రజాప్రతినిధులు.
సర్వ సభ్య సమావేశంలో ఎంపీపీ అనూషాదేవి, తహసిల్దార్ రామకృష్ణ

విశాలాంధ్ర-చింతపల్లి: మండలంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించడంలో అధికారులు వ్యవహరిస్తున్న ఉదాసీన వైఖరిని సహించేది లేదని ఎంపీపీ కోరాబు అనూష దేవి అన్నారు. స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో బుధవారం ఎంపీడీవో సీతామహాలక్ష్మి ఆధ్వర్యంలో ఎంపీపీ అనూష దేవి అధ్యక్షతన నిర్వహించిన సాధారణ మండల సర్వసభ్య సమావేశానికి విచ్చేసిన వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు ఆయా శాఖల ద్వారా ప్రజలకు అందుతున్న అభివృద్ధి, సంక్షేమాల తీరును వివరించారు. వాటిపై మండలంలోని ప్రజాప్రతినిధులు (సర్పంచ్లు, ఎంపీటీసీలు) అనేక ప్రశ్నలు సంధించారు. గత సర్వసభ్య సమావేశాలలో లేవనెత్తిన అనేక సమస్యలను అధికారులు పరిష్కరించకపోవడం పై పలువురు అసహనం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తహసిల్దార్ రామకృష్ణ మాట్లాడుతూ విద్యుత్ మీటర్ల జారీలో ఆ శాఖ అధికారులు ఎవరికి పడితే వారికి జారీ చేయకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వ భూముల్లో అక్రమంగా గృహాలు, దుకాణాలు నిర్మిస్తే చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఉపాధిహామీ పథకం ఏపీఓ రాజు మాట్లాడుతుండగా ఆ పనులపై ప్రజాప్రతినిధులు అనేక సందేహాలను లేవనెత్తారు. ఈ సందర్భంగా పథకంలో పనులు పనులు చేసిన ఉపాధి హామీ జాబ్ కార్డు దారుల(కూలీలు) నగదు గత నాలుగు నెలలుగా బ్యాంక్ ఖాతాల్లో జమకాలేదని, వెంటనే చర్యలు తీసుకోవాలని ఎర్రబొమ్మల ఎంపీటీసీ సభ్యుడు సెగ్గే సత్తిబాబు కోరగా అటువంటి పరిస్థితి ఉండదని, దానిపై విచారణ చేపడతానని ఆయన సమాధానం ఇచ్చారు. ఈ సందర్భంగా సమావేశాన్ని ఉద్దేశించి ఎంపీపీ కోరాబు అనూషాదేవి మాట్లాడుతూ అన్ని సర్వసభ్య సమావేశాలలో అన్ని శాఖల నుండి ముఖ్యమైన అధికారులు సమావేశానికి హాజరు కావాలని చెబుతున్నప్పటికీ కొన్ని శాఖల అధికారులు సర్వసభ్య సమావేశానికి హాజరు కాకపోవడాన్ని తీవ్రంగా పరిగణిస్తున్నామన్నారు. కొన్ని శాఖలలో అధికారులు మాత్రమే జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమాలను ప్రజా ప్రతినిధుల దృష్టికి తీసుకువస్తున్నారని, కొన్ని శాఖల అధికారులు గాని, ఉద్యోగులుగాని, ప్రజాప్రతినిధులకు కనీస సమాచారం అందించడం లేదని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. గత నాలుగు నెలలుగా ఉపాధిహామీ పథకం సిబ్బంది పనితీరు, కూలీల వేతనాలు బ్యాంకు ఖాతాల్లో జమ కాలేదని, సిబ్బందిని అడిగితే నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్నారన్నారు. పలువురు టీఏలు, ఫీల్డ్ అసిస్టెంట్లు తరుచూ విధులకు గైర్హాజరువుతున్నారన్నారు. నగదు విడుదలకు సంబంధించి జనరేట్ చేస్తామని, విధులకు దుమ్మా కొడుతున్న సిబ్బందిపై చర్యలు తీసుకుంటామని ఏపీఎం రాజు వివరణ ఇచ్చారు. మండలంలోని పలు పంచాయతీల్లో తాగునీటికి ఇబ్బందులు పడుతున్నామని ఆర్ డబ్ల్యూఎస్ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని, తాజంగిలో తాగునీటికి ఇబ్బందులు పడుతున్నామని సర్పంచి మహేశ్వరి సభ దృష్టికి తీసుకువచ్చారు. గిరిజన సంక్షేమ శాఖ, గిరిజన సహకార సంస్థ అధికారులు గత మూడు సర్వసభ్య సమావేశాల నుంచి హాజరుకావడం లేదని, ఆ శాఖ అధికారుల నిర్లక్ష్య వైఖరిపై జిల్లా కలెక్టరుకు ఫిర్యాదు చేస్తానని ఎంపీపీ అనూషాదేవి తెలిపారు. సమావేశంలో చర్చించిన, ప్రజా ప్రతినిధులు లేవనెత్తిన సమస్యలను సంబంధిత అధికారులు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీలు గోపీనాయక శారద, సాగిన వెంగళరావు, సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షురాలు దురియా పుష్పలత, అన్ని పంచాయతీల సర్పంచ్ లు, ఎంపీటీసీలు, వివిధ శాఖల మండలస్థాయి అధికారులు పాల్గొన్నారు.

మరణించే ముందు మంత్రికి మొర

మిత్రుడు మోసంతో వ్యాపారి బలవన్మరణం
తాను మరణించినా కుటుంబానికైనా న్యాయం చేయాలంటూ మంత్రికి విన్నపం

విశాలాంధ్ర-సాలూరు: పట్టణంలో దండిగాం రోడ్ దగ్గర మణికంఠ ఎలక్ట్రికల్ షాపు నిర్వహిస్తూ జీవిస్తున్న ఇందూరి నాగభూషణరావు (65) అనే వ్యాపారి బుధవారం ఉదయం షాపులో శ్లాబ్ కొక్కేనికి ఉరివేసుకొని బలవన్మరణం చెందిన సంఘటన పట్టణంలో సంచలనం రేకెత్తించింది. ఆత్మహత్యకు ముందు తన మరణానికి గల కారణాలను తెలుపుతూ నాగభూషణం విడుదల చేసిన వాయిస్ రికార్డింగులు కలకలం రేపుతున్నాయి. రికార్డింగుల్లో నాగభూషణం మాట్లాడుతూ తన స్నేహితుడు కృష్ణ అనే వ్యక్తి ఆర్థిక ఆగడాలను, మోసాన్ని భరించలేక బలవన్మరణానికి పాల్పడుతున్నానని వెల్లడించాడు. పట్టణంలో 32 ఏండ్లుగా వ్యాపారం నిర్వహిస్తున్న తాను ఐదేళ్లక్రితం తన స్వంత షాపుని కృష్ణ అనే వ్యక్తికి విక్రయించానన్నారు. కృష్ణ తనకున్న తెలివితేటలతో రూ.90లక్షల విలువైన షాపును 75లక్షలకే కొనుగోలు చేసుకున్నాడన్నారు. అందులో తనకి ఇవ్వవలసిన సొమ్మును వడ్డీతో తీసుకొని రూ.35 లక్షలు మిగిలిందని ఈ మొత్తాన్ని నీకు తరువాత చెల్లిస్తానని చెప్పాడని, అయితే తనకి అత్యవసరంగా డబ్బు అవసరమని అమ్మకం జరిపితే డబ్బులు ఇవ్వక పోవడం భావ్యం కాదని అడుగగా కేవలం పదిలక్షలు ఇచ్చాడన్నారు. మిగిలిన 25లక్షలు తన దగ్గరే ఉంచుకున్నాడని వాయిస్ రికార్డింగ్ లో వెల్లడించాడు. దీనితో పాటు అదే షాపుని మరల తనకి కిరాయికి ఇచ్చినట్లు రాయించుకొని ప్రతీనెల 20వేల రూపాయలు అద్దె వసూలు చేసేవాడన్నాడు. తన సొమ్ము కృష్ణ వద్ద 25 లక్షలు అట్టిపెట్టుకొని మరల ప్రతీనెల తనవద్ద అద్దె రూపంలో వసూలు చేయడంతో ఆర్థికంగా తాను చితికిపోయానని వెల్లడించాడు. తన సొమ్మును కృష్ణ అట్టిపెట్టుకోవడంతో తాను అప్పులు చేయాల్సిన పరిస్థితి దాపురించిందని వాపోయాడు. కృష్ణ చేసిన మోసాన్ని జీర్ణించుకోలేక పోతున్నానని ఈ విషయాన్ని మంత్రి సంధ్యారాణి దృష్టికి తీసుకువెళ్లేందుకు ప్రయత్నం చేసి విఫలం అయ్యానన్నారు. మంత్రికి ముఖ్య అనుచరుడుగా ఉన్న కృష్ణ తనకు కూడా స్నేహితుడు కావడంతో కృష్ణ పరువును సంధ్యారాణి వద్ద తీయడం ఇష్టం లేక తానే వెనకడుగు వేశానని వెల్లడించాడు. ఇప్పుడు సమస్యలు చుట్టుముట్టడంతో తనువు చాలిస్తున్నానని కృష్ణ వద్ద నుండి తనకి రావల్సిన మొత్తాన్ని నా కుటుంబానికి అందించి ఆదుకోవాలని మంత్రి సంధ్యారాణికి వాయిస్

రికార్డింగ్ లో విన్నవించాడు. కేవలం కృష్ణ వలనే తాను మరణిస్తున్నానని తనకి చెల్లించాల్సిన మొత్తాన్ని చెల్లించాకే మృతదేహాన్ని తరలించాలని వేడుకున్నాడు. వ్యాపారి బలవన్మరణంతో భార్య, బిడ్డలు భోరున విలపిస్తున్నారు. తమ కుటుంబం దిక్కులేనిది అయిందని వాపోతున్నారు. నాగభూషణం మరణంతో పట్టణంలో విషాద ఛాయలు అలముకున్నాయి. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పట్టణ పోలీసులు విచ్చేసి, మృత దేహాన్ని కిందకి దించి, సూ సైడ్ నోట్ ను స్వాధీనం చేసుకున్నారు.

కోయ భాష వాలంటీర్లను విధుల్లోకి తీసుకోవాలి

గిరిజన సంఘం

విశాలాంధ్ర-చింతూరు: అనేక ఏళ్లుగా గ్రామీణ ప్రాంతంలో ఆదివాసి విద్యార్థులకు మాతృభాషలో విద్యాబోధన సాంస్కృతిక పాటలు ఆటలు నేర్పిస్తున్న కోయ భాషా వాలంటీర్లను విధుల్లోనికి తీసుకోవాలనీ గిరిజన సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు సిసం సురేష్ డిమాండ్ చేశారు. బుధవారం ఐటిడిఏ ఏపీవో భాషా కు వాలంటీర్లను విధుల్లోకి తీసుకోవాలని కనీస వేతనం చెల్లించాలని సమస్యలను పరిష్కరించాలని వినతి పత్రాన్ని భాష వాలంటీర్లు గిరిజన సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు సీసం సురేష్ అందించారు, ఈ సందర్భంగా సీసం సురేష్ మాట్లాడుతూ ఏజెన్సీ గ్రామీణ ప్రాంతంలో విద్యార్థుల డ్రాప్ అవుట్స్ సంఖ్యను తగ్గిస్తూ పాఠశాల లో ప్రతిరోజు విద్యార్థులు హాజరయ్యేటందుకు మాతృభాష వాలంటీర్లను ప్రభుత్వం ఏర్పాటు చేసింది.ఈ ఏడాది రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే భాషా వాలంటీర్లను కొనసాగించాలని ఉత్తర్వులు కూడా ఇచ్చిందని ఈ ఉత్తర్వులను రాష్ట్రంలోని అన్ని ఐటిడిఏ పరిధిలోని పాఠశాలలలో భాషా వాలంటీర్లను తీసుకొని విధుల్లో నిర్వహిస్తున్నారని చింతూరు ఐటీడీఏ పరిధిలో ఉన్న కోయ బాషా వాలంటీర్లను విధులకు తీసుకొని వారికి గౌరవ వేతనం కేవలం 5000 రూపాయలు తో కుటుంబా జీవించడం చాలా కష్ట ప్రభుత్వం దీనిపై దృష్టి సారించాలని కనీస వేతనం 26000 ఇవ్వాలని ఉద్యోగ భద్రత కల్పించి భరోసాను ఇవ్వాలని, గ్రామీణ ప్రాంతంలో మాతృభాష వాలంటీర్ల ను తక్షణమే వారిని విధుల్లోకి తీసుకునేటట్టు చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో కోయ భాషవాలంటీర్స్ మడకం దారమ్మ, వెంకటేష్, ఎస్ కుమారి, సీతామహాలక్ష్మి, ఎం కుమారి, రామారావు కృష్ణంరాజు తదితరులు పాల్గొన్నారు.

పంచాయితీ పురోగతి పై శిక్షణ..

విశాలాంధ్ర-వై.రామవరం: మండల పరిషత్ కార్యాలయం లో బుధవారం ఎంపీడీవో బాపన్న దొర పంచాయతీల పురోగతి అంశం పై శిక్షణా సమావేశం నిర్వహించారు.ఈ శిక్షణ లో పేదరిక నిర్మూలన,

ఆరోగ్యకరమైన గ్రామ పంచాయతీ, సుపరిపాలన గ్రామ పంచాయతీ, నీటి సమృద్ధి కలిగిన గ్రామ పంచాయతీ, సామాజిక న్యాయం,మహిళా స్నేహ పూర్వక గ్రామ పంచాయతీ వంటి 9 అంశాల గురించి వివరించారు.శిక్షణలో మండలస్థాయి అధికారులు,పంచాయితీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

అంటిపేట గ్రామాన్ని సందర్శించిన ఎంపీడీఓ, డిప్యూటీ ఎంపీడీవో

విశాలాంధ్ర-సీతానగరం: మండలంలోని అంటిపేట గ్రామపంచాయతీని బుధవారం ఎంపీడీవో ప్రసాద్ డిప్యూటీ ఎంపీడీవో కుమార్ సందర్శించి గ్రామంలో పారిశుధ్య కార్యక్రమాలను పరిశీలించారు. చెత్త సేకరణ పరిశీలించి తడి చెత్త పొడి చెత్త

వేరువేరుగా సేకరించాలని తెలిపారు. గ్రామంలో పరిశుభ్రంగా ఉంచాలని, రక్షిత మంచినీటి పథకాల వద్ద ట్యాంకులను శుభ్రపరచాలని, పంచాయతీలో ఉదయం పూట పారిశుద్ధ్యం పై ప్రజలకు పెద్ద ఎత్తున అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పిల్లి మురళి గ్రీన్ అంబాసిడర్లు, గ్రామస్తుల పాల్గొన్నారు.

వైద్య సేవలవాహనాలు 108, 104, ఆకస్మిక తనిఖీలు

విశాలాంధ్ర-పాలకొండ: ప్రజలకు వైద్యసేవలు అందిస్తున్న వాహనాలు అయినా108,104,తదితర వాహనాలు బుధవారం స్థానిక ఏరియా ఆసుపత్రిలో తనిఖీలు నిర్వహించారు ఇటీవలే జూన్ 1తేదీ నుండి108,104 వాహనాలు ను నడిపే భాద్యతలు ను తీసుకున్న భవ్యసంస్థ పరిధిలో ఉన్న 108,104 వాహనాలను ఎన్టీఆర్ ఆరోగ్య శ్రీ డిప్యూటీ ఈఓడి.నరేందర్ ఆకస్మికంగా తనికీ చేశారు,దానిలో భాగంగా పాలకొండ ఏరియా హాస్పిటల్ లో ఉన్న నవజాత శిశు అంబులెన్సు లో ఉన్న మెడిసిన్స్ ను,పరికరాల పనితీరు ను,రికార్డులను, వాహనాలు కండిషన్ ను అడిగి మరి తెలుసుకున్నారు. వర్షాకాలంలో చిన్నపిల్లలు కు వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన తో పాటు, వైద్యశాలకు తీసుకువచ్చే సమయంలో ఇవ్వవలసిన మెరుగైన చికిత్స విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.అదే విధంగా104 లో మందులు సరఫరా మీద అడిగి తెలుసుకున్నారు. ఎక్విప్మెంట్ అంతా తనిఖీ చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని వారు సూచించారు ఈ కార్యక్రమం లో 108 రీజనల్ మేనేజర్ బాలరాజు,108 జిల్లా మేనేజర్ మన్మథనాయుడు104,జిల్లా మేనేజర్ ఎస్.కృష్ణ ఆపరేషన్ ఎగ్జిక్యూటివ్ గిరిబాబు సిబ్బంది పాల్గొన్నారు.

వైకాపా చేస్తున్న ఆరోపణలు వాస్తవ విరుద్ధం

తెదేపా చింతపల్లి మండల క్లస్టర్ ఇంచార్జ్, దుంబ్రిగూడ మండల పరిశీలకుడు రాము

విశాలాంధ్ర-చింతపల్లి : కూటమి ప్రభుత్వంపై వైకాపా చేస్తున్న ఆరోపణలు వాస్తవ విరుద్ధమని, కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకువెళ్లండి అంటూ విశాలాంధ్రలో బుధవారం ప్రచురితమైన కథనాన్ని ఖండిస్తున్నామని తెదేపా చింతపల్లి మండల క్లస్టర్ ఇంచార్జ్, దుంబ్రిగూడ మండల పరిశీలకుడు పాంగి రాము అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికలకు ముందు తెలుగుదేశం పార్టీ ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామన్నారు. నాడు వైకాపా ప్రభుత్వం మూడువేల రూపాయలు పెన్షన్ ఇస్తామని హామీ ఇచ్చి ఏడాదికి 250 రూపాయలు చొప్పున పెంచుకుంటూ ఐదేళ్లలో మూడు వేల రూపాయలు చేసిందని, అదే పెన్షన్ ను తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే వెయ్యి రూపాయలు పెంచి 4 వేల రూపాయల చొప్పున అందిస్తున్న విషయాన్ని ఈ సందర్భంగా వైకాపా నాయకులు గుర్తుంచు కోవాలన్నారు. అదే క్రమంలో అమ్మఒడి పేరిట ఇంటిలో ఎంతమంది పిల్లలు చదువుతున్నా వైకాపా ప్రభుత్వంలో ఒక్కరికే అమ్మ ఒడి ఇచ్చేవారని, నేడు తెదేపా ప్రభుత్వంలో ఇంటిలో ఎంతమంది పిల్లలు చదువు తుంటే అంతమంది పిల్లలకు తల్లికి వందనం పేరిట నగదు జమ చేసిన విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లను ఉచితంగా అందిస్తున్నామన్నారు. త్వరలోనే మహిళలకు ఉచిత బస్ ప్రయాణ సౌకర్యం కల్పిస్తామన్న హామీని నెరవేర్చనున్నామన్నారు. అన్నదాత సుఖీభవ పథకాన్ని త్వరలోనే అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. సుపరిపాలనలో తొలి అడుగు అనే కార్యక్రమంతో ప్రతి ఇంటింటికీ వెళ్లి సమస్య లు అడిగి తెలుసుకుంటున్నామన్నారు. గతంలో వైకాపా ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడమే గాక అభివృద్ధిని విస్మరించడం, ప్రజా సంక్షేమాన్ని పట్టించుకోకపోవడం వల్లనే 151 స్థానాలున్న ఆ పార్టీని గత సార్వత్రిక ఎన్నికలలో 11 స్థానాలకు పరిమితం చేసి ప్రతిపక్ష హోదా కూడా లేకుండా చేశారని ఈ సందర్భంగా ఆయన ఆరోపించారు.

పాలకొండలో... బాబు షూరిటీ మోసం గ్యారంటీ...

విశాలాంధ్ర-పాలకొండ: పాలకొండ పట్టణంలో వైయస్సార్సీపి నియోజకవర్గ స్థాయి విస్తృతస్థాయి సమావేశం స్థానిక ఏ ఎం జి కన్వర్షన్ హాలులో బుధవారం మాజీ శాసనసభ్యులు విశ్వసరాయి కళావతి అధ్యక్షతన నిర్వహించారు ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న పార్వతీపురం మన్యం జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షుడు శత్రు చర్ల పరీక్షిత్ రాజు మాట్లాడుతూ కూటమి పరిపాలన ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి యాదాది పరిపాలన సాగించిందని దీనికోసం గొప్పలు చెప్పుకొని ప్రచార యావతో ప్రజలను మభ్యపెడుతున్నారని ఎద్దేవ చేశారు సూపర్ సిక్స్ కాస్త తుస్సు అయిందని తీవ్రస్థాయిలో మండిపడ్డారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్ ఎంపీ గుమ్మ తనుజారాణి, మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో మన సత్తా చాటాలని గ్రామస్థాయి నుండి ప్రతి కార్యకర్త అందుకు సిద్ధంగా ఉండాలని టిడిపి జనసేన బిజెపి కుటమి పరిపాలన వైఫల్యాలను ప్రజలకు తీసుకువెళ్లాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు ఎన్నికలకు ముందు చేయలేనటువంటి హామీలను ప్రజలకు ఇచ్చి ప్రజలకు బాబు షూరిటీ మోసం గ్యారంటీ అని మరోసారి రుజువయిందని ఆంధ్రప్రదేశ్ ప్రజలు కూటమి చెప్పిన కల్లబొల్లి కబుర్లకు మోసపోయారని విమర్శించారు ప్రజలు విజ్ఞులు ప్రతిదీ అవగాహన చేసుకున్నారని అన్నారు గత వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు నేరుగా ప్రజల వద్దకే వెళ్ళేవి అని ఈ సందర్భంగా గుర్తు చేశారు ఏడాది పాలనలోనే కుటమి ప్రభుత్వం విఫలమయిందని అన్నారు ఈ కార్యక్రమంలో నాలుగు మండలాల అధ్యక్షులు, పాలకొండ మండల అధ్యక్షుడు కనపాక సూర్య ప్రకాష్ పట్టణ అధ్యక్షుడు వెలమల మన్మధరావు తో పాటు జడ్పిటిసిలు ఎంపీటీసీలు సర్పంచులు స్థానిక మున్సిపల్ కౌన్సిలర్స్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

బీజేపీ మండల కమిటీ ఎన్నిక ఏకగ్రీవం

విశాలాంధ్ర-రంపచోడవరం : రంపచోడవరం మండల బిజెపి అధ్యక్ష , ప్రధాన కార్యదర్శి ఎన్నిక ఏకగ్రీవం అయింది. రాష్ట్ర పార్టీ ఆదేశాను సారం, జిల్లా అధ్యక్షురాలు మతం శాంతి కుమారి పార్టీ సంస్థాగత ఎన్నికల జిల్లా ఇంచార్జ్ పుట్ట గంగయ్య సూచనలు మేరకు ఈ ఎన్నికలు నిర్వహించడం జరిగింది. అధ్యక్షునిగా సొల్ల విశ్వరెడ్డి(చెరువూరు) ప్రధాన కార్యదర్శిగా సవర్ల అబ్బారెడ్డి, (పెదపాడు) ఏకగ్రీవంగా ఎన్నికైనారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల దృష్టిలో పెట్టుకుని నూతన కమిటీ ఎన్నిక జరిగిందని భారతీయ జనతా పార్టీ నాయకులు కారం సీతారామన్న దొర (ఢిల్లీ బాబు) తెలిపారు. నేటి నుండే అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బాధ్యతలు స్వీకరిస్తారని అసెంబ్లీ కన్వీనర్ ఈక బుల్లి కొండల దొర తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యదర్శి కుండ్ల కృష్ణ రెడ్డి, తుర్రం బాబురావు,సారపు ప్రతాప్ దొర, గురు ప్రసాద్, చిలక రెడ్డి, కారు లక్ష్మి, మడకమ లక్ష్మన్ దొర, ముత్యాలరెడ్డి, కారం చిన్నబ్బాయి దొర, తదితరులు పాల్గొన్నారు.

వైకాపా శ్రేణులు జనసేనలో చేరుతున్నట్లు వస్తున్న ప్రకటనలు అవాస్తవం

చౌడుపల్లి సర్పంచ్ లలిత, వైకాపా నాయకుడు సింహాచలం

విశాలాంధ్ర-చింతపల్లి : తమ పంచాయతీలోని వైకాపా శ్రేణులు జనసేన పార్టీలో చేరినట్లు జనసేన పార్టీ నాయకులు చేస్తున్న ప్రకటనలలో నిజం లేదని చౌడుపల్లి సర్పంచ్ గేమ్మెల లలిత, వైకాపా నాయకుడు సింహాచలం అన్నారు. బుధవారం ఆ పార్టీ నాయకులతో కలిసి వారు మాట్లాడుతూ తమ పంచాయతీలోని వివిధ గ్రామాలకు చెందిన వైకాపా శ్రేణులు జనసేన పార్టీలో చేరుతున్నారంటూ ఆ పార్టీ నాయకులు చేస్తున్న ప్రచారం నిజం కాదన్నారు. తమ పార్టీ నుండి ఏ ఒక్కరూ ఇతర పార్టీలకు వెళ్లడం లేదన్నారు. తమ పంచాయతీలోనే గాక ఈ నియోజకవర్గంలోనే వైకాపాకు పట్టున్న విషయాన్ని కూటమి పార్టీలకు చెందిన నాయకులు గుర్తుంచుకోవాలన్నారు. పార్టీ అధికారంలో ఉన్నంత మాత్రాన ప్రజలు ఆ పార్టీ వైపు ఆకర్షితులు అవుతున్నారన్న భ్రమలో కూటమి పార్టీలకు చెందిన నాయకులు ఉన్నారని, ప్రజలను భ్రమలకు గురి చేయడం జనసేన పార్టీ నాయకులకు తగదన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పంచాయతీ వార్డు సభ్యుడు కోరారు కరుణానిధి, ఇతర నాయకులు పాల్గొన్నారు.

పంచాయతీ పురోగతి సూచికపై శిక్షణ

విశాలాంధ్ర-సీతానగరం: పంచాయతీ పురోగతి సూచికపై (పిఏఐ) పై శిక్షణ కార్యక్రమం ఎంపీడీఓ ఎంఎల్ఎన్ ప్రసాద్ అధ్యక్షతన సీతానగరం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించారు. కార్యక్రమం లో పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్లు, ఇంజినీరింగ్ అసిస్టెంట్లు, ఏఎన్ఎంలు పాల్గొన్నారు. శిక్షణలో గ్రామ పంచాయతీలు సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు సాధించుటకు గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళికలు తయారు చేయుటకు రిసోర్స్‌పర్సన్స్ అయిన కార్యదర్శులు మనోహర్, శ్రీనివాసరావు, శశిభూషణరావులతో అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీఓ కుమార్ వర్మ తదితరులు పాల్గొన్నారు.

లేబర్ కోడ్ లు మాకొద్దు....

మా హక్కులు కాపాడే చట్టాలే మాకు ముద్దు

దేశవ్యాప్త సమ్మెలో భాగంగా కార్మికులు

విశాలాంధ్ర-వి. ఆర్. పురం: కేంద్రంలో ఉన్న మోడీ ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ లేబర్ కోడ్ లు మాకు వద్దు... మా హక్కులు కాపాడే చట్టాలే మాకు ముద్దు అంటూ మండలంలోని కార్మికులు, రైతులు, ఉపాధి కార్మికులు సమ్మెలో పాల్గొని సమ్మెను జయప్రదం చేశారు. ముందుగా రేకపల్లి తహసిల్దార్ కార్యాలయం సమీపం నుంచి కార్మికులంతా పెద్ద ఎత్తున ర్యాలీగా నినాదాలు చేస్తూ రేకపల్లి ప్రధాన కూడలి వద్దకు చేరుకొని మానవహారం చేపట్టారు. అనంతరం సభ నిర్వహించడం జరిగింది. ఈ సభలో సున్నం రంగమ్మ అధ్యక్షత వహించగా సిఐటీయు నాయకులు పులి సంతోష్ కుమార్, ఎం రాజేశ్వరి వ్యాకాస నాయకులు సోయం చినబాబు గిరిజన సంఘం నాయకులు పూనెం ప్రదీప్ కుమార్ తదితరులు ప్రసంగించారు. దేశవ్యాప్తంగా కార్మికులు ముక్తకంఠంతో వ్యతిరేకిస్తున్న నాలుగు లేబర్ కోడ్లను తక్షణమే మోడీ ప్రభుత్వం రద్దు చేయాలని లేకుంటే కార్మికుల ఆగ్రహానికి గురికాక తప్పదని వారు హెచ్చరించారు. కార్మికులకు అమలు చేయాల్సిన కనీస చట్టాల్ని పటిష్టంగా అమలు చేయాలని,సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని,సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం కనీస వేతనం 26000 ఇవ్వాలని, అసంఘటిత కార్మికులకు సంక్షేమ పథకాలు అమలు చేయాలని వారు మాట్లాడుతూ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమ్మె కార్యక్రమంలో అంగన్వాడి వర్కర్స్ & హెల్పర్స్, ఆశ వర్కర్స్,మధ్యాహ్న భోజన వర్కర్లు, పాఠశాల శానిటైజర్లు,ఉపాధి ఫీల్డ్ అసిస్టెంట్లు, రైల్వే వర్కర్లు, వెలుగు వివోఏలు, రైతులు, ఉపాధి కార్మికులు, ప్రజాతంత్ర ఉద్యమ నాయకులు పంకు. సత్తిబాబు, పోడియం శ్రీరామ్మూర్తి, వఘ్లాది రమేష్, పులి బొజ్జి, గుండెపుడి లక్ష్మణరావు, కమ్మసిచ్చు. సత్యనారాయణ, కారం సత్తిబాబు, గొర్రె రాజు తదితరులు పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వ సంవత్సర పాలనతో రాష్ట్రం గాడిలో పడింది

ఎమ్మెల్యే రాష్ట్ర విప్ జగదీశ్వరి హితవు

విశాలాంధ్ర-జియ్యమ్మవలస: సవత్సర కాలంలోనే ప్రస్తుత కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆలోచన ముందుచూపు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చొరవ ఉమ్మడి ఆలోచనలతో రాష్ట్రం అభివృద్ధి పధాన దూసుకు వెళ్తుందని కురుపాం శాసన సభ్యురాలు రాష్ట్ర విప్ తోయక జగదీశ్వరి అన్నారు.బుధవారం ఆమె బి జె పురం పంచాయితీలో సుపరి పాలనలో తొలి అడుగు కార్యక్రమం లో భాగంగా రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి వైరిచర్ల వీరేష్ చంద్రదేవ్ తో కలసి ఇంటిఇంటికి వెళ్లి ప్రభుత్వం నుండి వచ్చే సంక్షేమ పథకాలు సక్రమంగా అందుతున్నాయా అంటూ అడిగి తెలుకున్నారు. ఏడాది లోపే ఇచ్చిన హామీలు అమలు చేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం దూసుకు వెళ్తుందని సూపర్ సిక్స్ కార్యక్రమం హామీలలో లో భాగంగా వచ్చే నెల 15వ తేదీ నుండి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభం కానుందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నిర్వాహక కార్యదర్శి దత్తి లక్ష్మణరావు అరకు పార్లమెంటరీ పార్టీ అధికార ప్రతినిధి డొంకాడ రామకృష్ణ ఎంపీపీ బొంగు సురేష్ రమా శంకర్ పల్ల రాంబాబు కరి రాజేంద్ర నాయుడు సర్పంచులు, తదితర్లు పాల్గొన్నారు.

యాచకుని పట్ల మానవత్వం చాటిన యువకుడు

విశాలాంధ్ర-ఎటపాక: గుర్తు తెలియని వాహనం ఢీకొని గాయపడిన యాచ కుని పట్ల మండల పరిధిలోని నెల్లిపాక గ్రామానికి చెందిన యువకుడు ముదిగొండ వినయ్ మానవత్వం చాటుకున్నారు. నెల్లిపాక గ్రామ సమీపంలో ప్రమాదానికి గురై జాతీయ రహదారి పక్కన పడి ఉన్న యాచకున్ని యువకుడు వినయ్ గుర్తించి ఫస్ట్ ఎయిడ్ చేసి ఆకలితో ఉన్న తనకు భోజనం ఏర్పాటు చేశారు. చిరిగిన వస్త్రాలతో ఉన్న యాచకునికి వస్త్రాలు అందించగా స్థానికులు యువకుడు వినయ్‌ను ప్రత్యేకంగా అభినందించారు. స్థానికంగా ఎవరికి ఏ ఆపద సంభవించినా, రోడ్డు ప్రమాదాల్లో గాయపడినా మరణించినా నేనున్నానంటూ తన వంతు సహకారం అందించడంలో వినయ్ గుర్తింపు పొందాడు. వీరితో పాటు బచినేని అనిల్, కొల్లు అనిల్, చింత దుర్గయ్య సహాయం అందించారు.

గ్రామ కమిటీలతోనే పార్టీ అభివృద్ధి

ఎన్నికల పరిశీలకుడు రాంబాబు

విశాలాంధ్ర-దుంబ్రిగుడ: గ్రామ కమిటీలతోనే పార్టీ మరింత అభివృద్ధి చెందుతుందని ఎన్నికల పరిశీలకులు రాంబాబు అన్నారు. మండలంలోని తూటంగి, లై గండ, గుంటసీమ, రంగేళి సింగ్, గుంటగన్నెల పంచాయతీలలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు టి. సుబ్బారావు ఆధ్వర్యంలో ప్రతి గ్రామపంచాయతీలో గ్రామ కమిటీ ఎన్నికలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ కమిటీ ద్వారానే తెలుగుదేశం పార్టీ పురోగతి అభివృద్ధి చెందుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

టిడిపి మండల నూతన అధ్యక్షునిగా జోగి భుజంగ రావు

విశాలాంధ్ర-జియ్యమ్మవలస: మండల తెలుగుదేశం పార్టీ నూతన అధ్యక్షునిగా జోగి భుజంగరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కురుపాం నియోజకవర్గ శాసన సభ్యురాలు ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి, రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి వైరిచర్ల వీరేశ్ చంద్ర దేవ్ మరియు తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులతో సమావేశమై ఏకగ్రీవంగా ఎన్నుకొని మండల తెలుగుదేశం పార్టీ నూతన అధ్యక్షునిగా భుజంగా రావు ప్రకటించారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షునిగా ఎన్నికైన జోగి భుజంగరావు మాట్లాడుతూ అధిష్టానం నాపై నమ్మకంతో ఇచ్చిన ఈ గురు తర బాధ్యతను ప్రభుత్వ ఆదేశాల మేరకు తూచా తప్పకుండా పాటిస్తానని అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి మరియు తెలుగుదేశం పార్టీ శ్రేణులకు ధన్యవాదాలు తెలియజేశారు.

పాలకొండ ఆర్టిసి అసిస్టెంట్ డిపో మేనేజర్ గా రమేష్

విశాలాంధ్ర-పాలకొండ : పాలకొండ ఏపీఎస్ఆర్టీసీ అసిస్టెంట్ డిపో మేనేజర్ గా వీ రమేష్ బుధవారం బాధ్యతలు చేపట్టారు ఈ సందర్భంగా రమేష్ ను ఎంప్లాయిస్ యూనియన్ జోనల్ సెక్రెటరీ భానూరు కృష్ణమూర్తి మర్యాదపూర్వకంగా కలిసి దుస్సాలువతో సత్కరిస్తూ స్వాగతం పలికారు ఈ సందర్భంగారమేష్ మాట్లాడుతూ కార్మికులందరూ సహాయ సహకారాలు అందించాలని ఆర్టీసీ డిపో అభివృద్ధికి కలిసి పని చేద్దామని అన్నారు.

మూసివేత దిశగా చింతపల్లి సేంద్రీయ వ్యవసాయ పాలిటెక్నిక్ .?

2025-2026 విద్యా సంవత్సరం నుంచి అమలు.?

ఉన్నతాధికారుల నుంచి ఆదేశాలు జారీ..?

అదే బాటలో తిరుపతి వ్యవసాయ పాలిటెక్నిక్?

విశాలాంధ్ర-చింతపల్లి: ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో చింతపల్లిలో ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం వద్ద నిర్వహించబడుతున్న సేంద్రీయ వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాలను మూసి వేసే ఆలోచనలో ఆ శాఖ ఉన్నతాధికారులు ఉన్నట్లు తెలిసింది . అదే బాటలో తిరుపతి లో నిర్వహించబడుతున్న వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాల కూడా ఉన్నట్లు తెలిసింది. ఈ మేరకు ఆ శాఖ ఉన్నతాధికారుల నుంచి సంబంధిత వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాలల యాజమాన్యాలకు ఉత్తర్వులు జారీ అయినట్లు తెలిసింది. ఈ ఏడాది (2025- 2026) విద్యా సంవత్సరం నుండి సేంద్రియ వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాల మూసివేస్తున్నట్లు ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నట్లు తెలిసింది. విశ్వసనీయంగా అందిన సమాచారం మేరకు పూర్వపు (ఉమ్మడి విశాఖ జిల్లా) ప్రస్తుతం అల్లూరి జిల్లా చింతపల్లి మండల కేంద్రానికి సమీపంలోని ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం వద్ద వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాలను ప్రభుత్వం మంజూరు చేసింది. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాలల ఏర్పాటుతో పాటు చింతపల్లి ప్రాంతంలో కూడా కళాశాల ఏర్పాటు చేస్తే ఈ ప్రాంతంలో ఉన్న విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని భావించిన అధికారులు చింతపల్లి కేంద్రానికి వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాలను మంజూరు చేశారు.. ఇందులో భాగంగా ఏజెన్సీ ప్రాంత విద్యార్థుల సౌకర్యార్థం 2011 వ విద్యా సంవత్సరంలో చింతపల్లి లో వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాలను ఏర్పాటు చేయడంతో, స్థానిక ఆచార్య ఎన్జీరంగా ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన కేంద్రంలో, ఈ కళాశాలను ఏర్పాటు చేశారు. ప్రారంభంలో సుమారు 30 మంది విద్యార్థులతో ఈ కళాశాలను ప్రారంభించారు అప్పటినుండి గత ఏడాది 2024- 2025 సంవత్సరం వరకు సుమారు 14 సంవత్సరాలు పాటు విద్యార్థులతో ఈ కళాశాల దిగ్విజయంగా నిర్వహించబడుతోంది. ఈ కళాశాలలో విద్యనభ్యసించిన విద్యార్థులు ఎంతోమంది వివిధ స్థాయిలో స్థిరపడినట్లు తెలుస్తోంది. అయితే ప్రస్తుతం అధికారులు ఆలోచన కళాశాలలో ప్రవేశాలు పూర్తిగా క్షీణించడంతో పాటు బడ్జెట్ కేటాయింపులు పూర్తి స్థాయిలో లేకపోవడంతో 2025-2026 విద్యా సంవత్సరం నుండి వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాల తిరుపతి లో నిర్వహించబడుతున్న కళాశాలతో చింతపల్లిలో నిర్వహించబడుతున్న సేంద్రీయ వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాలను మూసివేస్తున్నట్లు ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు జారీ అయినట్లు తెలిసింది. రాష్ట్రంలోనే ఏకైక కళాశాల చింతపల్లి సేంద్రియ వ్యవసాయ కళాశాల ప్రస్తుతం అల్లూరి జిల్లా చింతపల్లిలో నిర్వహించ బడుతున్న సేంద్రీయ వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాల రాష్ట్రంలోనే ఏకైక కళాశాలగా గుర్తింపు ఉంది. రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లో వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాల ఉన్నప్పటికీ సేంద్రియ వ్యవసాయ కళాశాల మాత్రం చింతపల్లిలోనే ఈ ప్రాంత విద్యార్థుల సౌకర్యార్థం అధికారులు ఏర్పాటు చేశారు. అయితే ప్రస్తుతం ఈ ఏడాది (2025- 2026 విద్యా సంవత్సరం) నుంచి కళాశాలను మూసివేసే ఆలోచనలో అధికారులు ఉన్నట్లు జారీ అయిన ఉత్తర్వుల ద్వారా తెలిసింది. ఏజెన్సీ ప్రాంత విద్యార్థిని విద్యార్థులకు ఎంతో ఉప యోగకరంగా ఉన్న సేంద్రీయ వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాలను వివిధ కారణాల రీత్యా మూసివేసే దిశలో ఉండటంతో ఈ ప్రాంత విద్యార్థులు దూరప్రాంతాలకు వెళ్లి చదువుకునే పరిస్థితి లేనందున రానున్న కాలంలో ఈ ప్రాంత విద్యార్థులు ఇబ్బంది పడే పరిస్థితులు కనిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఉన్నతాధికారులు పునరాలోచన చేసి, ఏజెన్సీ ప్రాంత పరిస్థితుల దృష్ట్యా ఈ ప్రాంత విద్యార్థుల సౌకర్యార్థం సేంద్రీయ పాలిటెక్నిక్ కళాశాలను మూసి వేయకుండా కొనసాగించాలని ఈ ప్రాంతీయులు కోరుతున్నారు.

మా పైనే దౌర్జన్యం చేసి మాపై ఫిర్యాదు చేశారు

విశాలాంధ్ర-ఎటపాక: భద్రాచలం దేవస్థానము చెందిన అధికారులూ, సిబ్బంది, తమ పై దౌర్జన్యం చేసి తమ ఇండ్లను కూలగొట్టే ప్రయత్నం చేసారని పురుషోత్తమ పట్నం రైతులూ ఆరోపించారు. బుదవారం విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. మంగళవారం ఓ మహిళ తమ ఇంటిని నిర్మించుకునే క్రమంలో భద్రాచలం దేవస్థానము సిబ్బంది మూకు ముడి గా వచ్చి తమ పై దాడిచేశారనీ. ఈ క్రమలో తమ పై దాడి చేసి, వారి పై దాడి చేశారని, మాపై పోలీసులకు పిర్యాదు చేశారని , మేము గత 70 ఏళ్ల నుండి ఈ భూముల్లో నివాసం ఉంటున్నామని, ఆ భూమి హక్కు పత్రాలు మా దగ్గర ఉన్నాయని చూపించారు. ఇకనైన దేవస్థానము అధికారులూ తమ తో చర్చించి ఈ సమస్యలని పరిష్కరించాలనీ గ్రామస్తులు కోరుతున్నారు.

హైకోర్టు ఆదేశాలు పాటించాలి...

తెలంగాణ ఆలయ అధికారులు ఆంధ్రా పోలీసులకు సమాచారం ఇవ్వాలి....

ఏఎస్పీ పంకజ్ కుమార్ మీనా

విశాలాంధ్ర-ఎటపాక: అల్లూరి జిల్లా ఎటపాక మండలం పురుషోత్తపట్నం లోని భద్రాచలం సీతారామస్వామి ఆలయ భూములు పై ఆంధ్రా హైకోర్టు భద్రాచలం దేవస్థానంకు అనుకూలంగా తీర్పు ఇచ్చారని కోర్టు నిర్ణయాన్ని ప్రతీ ఒక్కరూ గౌరవించాలని చింతూరు ఏ ఎస్పీ పంకజ్ కుమార్ మీనా అన్నారు. ఎటపాక పోలీస్ స్టేషన్ లో విలేకర్ల సమావేశంలో వివరాలు వెల్లడించారు.భద్రాచలం దేవస్థానం అధికారులు ఆంధ్రప్రదేశ్ లోని అల్లూరి సీతరమరాజు జిల్లా ఎటపాక మండలం పురుషోత్తపట్నం లోని ఆలయ భూముల్లో అక్రమ నిర్మాణాలు అడ్డుకోవడాని వెళ్లిన క్రమంలో స్థానికులుకు ,ఆలయ సిబ్బందితో తోపులాట జరిగింది.తెలంగాణాకు చెందిన దేవస్థానం అధికారులు ఆంధ్రా ప్రాంతంలోని ఎటపాక పోలీసులు కు సమాచారం ఇవ్వలేదని అన్నారు.ఏపీలోని పోలీసులకు ముందస్తు సమాచారం ఇచ్చినట్లయితే తగిన బందోబస్తు ఏర్పాటు చేసేవాళ్ళమన్నారు.ఈ విషయంపై తెలంగాణ పోలీసు ఉన్నతాధికారులుతో మాట్లాడాము.పురుషోత్తపట్నం గ్రామస్తులు సమన్వయం పాటించాలని కోరారు.ఈ ఘటనపై భద్రాచలం దేవస్థానం అధికారులు,పురుషోత్తపట్నం గ్రామస్తులు పిర్యాదు చేసారు.కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నాం.

సంక్షేమాన్ని సంక్షోభంలోకి నెట్టిన కూటమి సర్కార్

జడ్పిటిసి బాలయ్య

విశాలాంధ్ర-చింతపల్లి : వైయస్ రాజశేఖర్ రెడ్డి, వైయస్ జగన్మోహన్ రెడ్డి ల ప్రభుత్వాలలో ప్రవేశపెట్టి అమలుపరిచిన సంక్షేమ పథకాలను కూటమి ప్రభుత్వం సంక్షోభంలోకి నెట్టిందని స్థానిక జడ్పిటిసి సభ్యులు పోతురాజు బాలయ్య అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ అధికారంలోకి రావడమే లక్ష్యంగా పెట్టుకున్న తెలుగుదేశం సార్వత్రిక ఎన్నికల సమయంలో అమలు సాధ్యం కానీ హామీలు గుప్పించిందన్నారు. ఒంటరిగా వైకాపాను ఎదుర్కోలేక మతోన్మాద బిజెపి, జనసేన పార్టీలతో జతకట్టి కూటమిగా ఏర్పడిందన్నారు. వైకాపా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను పేర్లు మార్చి సూపర్ సిక్స్ పథకాలంటూ ప్రజలను మభ్యపెట్టిందన్నారు. అమ్మ ఒడిగా వైకాపా అందించే పథకాన్ని తల్లికి వందనం పేరిట మార్చిందన్నారు. ఇదే విధంగా మిగిలిన పథకాలను వైకాపా నుండి కాపీ కొట్టారన్నారు. ఏడాది కాలంలోనే సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తామన్న రాష్ట్ర (తెదేపా) ప్రభుత్వం గడచిన ఏడాదిలో పెన్షన్, తల్లికి వందనం పథకాలు మినహా మిగిలిన పథకాలను అమలు పరచలేక పోయిందన్నారు. ఏడాదికి ఒక పథకం అమలు పరుస్తూ ప్రజలను ఏమారుస్తున్నారని ఆరోపించారు. ఇటువంటి వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకు వెళ్ళవలసిన బాధ్యత వైకాపా ప్రజా ప్రతినిధులు, నాయకులు, పార్టీ శ్రేణులపై ఉందన్నారు. రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలలో వైకాపా సత్తా చూపడం ఖాయమని ఈ సందర్భంగా ఆయన జోష్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు వాంగి గణబాబు, వేములపూడి పరమేశ్వరరావు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

కార్మిక హక్కులను హరించే చట్టాలను రద్దు చేయాలి...

విశాలాంధ్ర-పాలకొండ... కార్మిక హక్కులను హరించే నాలుగు నల్ల చట్టాలను రద్దు చేయాలని దేశవ్యాప్త సమ్మెలో భాగంగా బుధవారం పాలకొండ పట్టణంలో స్థానిక శ్రీ కోటదుర్గ గుడి జంక్షన్ నుంచి తాసిల్దార్ కార్యాలయం వరకు అనేక కార్మిక కర్షకసంఘాలతో భారీ ర్యాలీని నిర్వహించారు.ఈ సందర్భంగా సిఐటియు నాయకులు దావాల రమణారావు మాట్లాడుతూ కార్మికులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని అలాగే కార్మికులందరికీ 26 వేల రూపాయలు వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు భవన నిర్మాణ కార్మికులకు రావలసిన క్లైమ్ లను తక్షణమే విడుదల చేయాలని పెంచిన విద్యుత్తు చార్జీలను తగ్గించాలని,రైతులు పండించిన పంటలకు తగిన మద్దతు ధర ఇవ్వాలని ఉపాధి హామీ పథకం 200 రోజులకు పెంచి వారికి ఇస్తున్నటువంటి వేతనాలను పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక కర్షక వ్యతిరేక విధానాలను అనుసరిస్తున్నాయని ఇది సరైన పద్ధతి కాదని ఈ సందర్భంగా హెచ్చరించారు ఈ ధర్నా కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు ఆటో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

గర్భిణీల్లో రక్తహీనత నివారణపై దృష్టి సారించాలి....

డిఎం&హెచ్ఓ డా. భాస్కరరావు

విశాలాంధ్ర-బెలగాం: సురక్షిత ప్రసవమే ధ్యేయంగా గర్భిణీలకు వైద్య సేవలు అందజేయాలని జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్. భాస్కరరావు పేర్కొన్నారు. పార్వతీపురం మండలం బందలుప్పి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన పిఎంఎస్ఎంఎ కార్యక్రమాన్ని బుధవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. గర్భిణీలకు నిర్వహించిన ఆరోగ్య తనిఖీలు, వైద్య పరీక్షలు, వాటి నివేదికలు రికార్డులు, ఎంసిపి కార్డుల్లో పరిశీలించారు. హిమోగ్లోబిన్ శాతం కొంత మంది గర్భిణీల్లో వృద్ధి చెందకపోవడాన్ని గమనించి అందుకు గల కారణాలపై వైద్య సిబ్బందిని ఆరా తీశారు. ఐరన్, కాల్షియం మాత్రలు, పౌష్టికాహారం సరిగా తీసుకుంటున్నారా లేదా గృహ సందర్శనలు చేసి గమనించాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు. హైరిస్క్ గర్భిణీలతో మాట్లాడి వారి ఆరోగ్యస్థితి, అందుతున్న వైద్య, అంగన్వాడీ సేవలపై అడిగి తెలుసుకున్నారు. సీజనల్ వ్యాధులకు గురికాకుండా అక్కడున్న గర్భిణీలకు సూచించారు. పిహెచ్సీలో త్రాగునీటి లభ్యతను పరిశీలించారు. వైద్యాధికారులు ఎప్పటికప్పుడు వైద్య సిబ్బందితో సమీక్షించి రక్తహీనత, హైరిస్క్ గర్భిణీల ఆరోగ్యం మెరుగుకు కార్యాచరణ చేయాలన్నారు. ప్రతీ నెలా పిహెచ్సీలో ఎన్ని సాధారణ కాన్పులు చేపడుతున్నారో రికార్డులో పరిశీలించారు. అన్ని సాధారణ ప్రసవాలు పిహెచ్సీలో జరిగేలా కృషి చేయాలన్నారు. అనంతరం డాక్టర్ భాస్కరరావు ల్యాబ్, లేబర్ రూమ్, వార్డు పరిశీలించారు. ఆసుపత్రి ఆవరణ, ప్రాంగణాన్ని ఎప్పటికపుడు పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రాం అధికారి డా. రఘు, వైద్యాధికారులు డాక్టర్ ఎస్ఎంకె తిరుమల ప్రసాద్, డా. శ్రీకాంత్, సూపర్వైజర్ శ్రీరాములు నాయుడు, నాగమ్మ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

గర్భిణులకు వైద్య పరీక్షలు

విశాలాంధ్ర-సీలేరు: సీలేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమంలో భాగంగా గర్భిణీలకు డాక్టర్ ఎస్.కె.ఖాదర్ మస్తాన్ వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం అవగాహన కల్పించారు. గర్భిణీలు ఆసుపత్రిలోనే డెలివరీ చేయించుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య పర్యవేక్షకులు ఎన్.త్రినాథ్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

టీడీపీ సంస్థాగత ఎన్నికల పై సమీక్షా సమావేశం

హాజరైన మాజీ ఎమ్మెల్యే లు, పార్టీ పరిశీలకులు

విశాలాంధ్ర-రంపచోడవరం : రంపచోడవరం నియోజకవర్గ శాసనసభ్యులు మిరియాల శిరీష దేవి అధ్యక్షతన ఈ రోజు స్థానిక ఫంక్షన్ హాల్ లో నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సంస్థాగత ఎన్నికల పై సమీక్ష సమావేశం జరిగింది. ముందుగా తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే శిరీష దేవి మాట్లాడుతూ త్వరలో ఏర్పాటు కాబోతున్న తెలుగుదేశం పార్టీ సంస్థాగత ఎన్నికలు అందరి సమన్వయం తో జరుగుతాయని అన్నారు. ఈ నెల 15 న అడ్డతీగల మండలంలో తెలుగుదేశం పార్టీ ప్రెసిడెంట్ ఎన్నిక 16 న గంగవరం మండలం పార్టీ అధ్యక్ష ఎన్నిక ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా పలువురు ముఖ్య నాయకులు మాట్లాడుతూ టిడిపి పార్టీ కోసం శ్రమించిన అందరికీ సముచిత స్థానం కల్పించేలా ఎమ్మెల్యే చొరవ తీసుకొని చంద్రబాబు దృష్టి కి తీసుకెళ్లాలని పలువురు కోరారు. ఈ సమావేశానికి రంపచోడవరం నియోజకవర్గ పరిశీలకులు కొల్లుబోయిన శ్రీనివాస్ యాదవ్, మాజీ శాసనసభ్యులు శీతంశెట్టి వెంకటేశ్వరరావు, చిన్నం బాబూ రమేష్,వంతల రాజేశ్వరి, జీసీసి డైరెక్టర్ గొర్లె సునీత, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు మఠం విజయభాస్కర్, ఏఎంసీ చైర్మన్ లోతా లక్ష్మణ రావు, కరకా వెంకటరమణ, శివాజీ, 11 మండలాల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, ప్రజా ప్రతినిధులు, జమాల్ ఖాన్, సొసైటీ సభ్యులు, నియోజకవర్గ ఎన్నికల సంస్థాగత ఎన్నికల పరిశీలకులు కొత్త వెంకటేశ్వరరావు, ముడి నారాయణస్వామి గారు, 11 మండలాల ఎన్నికల పరిశీలకులు గొంది నాగేశ్వరరావు, సుభాష్ చంద్రబోస్ అప్పారావు, మహిళా నాయకులు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

సీపీఐ నాయకుల బృందం పరామర్శ...

విశాలాంధ్ర-బెలగాం : సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ పార్వతీపురం మన్యం జిల్లా నాయకులు కామ్రేడ్ పి. సంగం తండ్రి గారు ఇటీవల మృతి చెందారు. సమాచారం తెలుసుకున్న పార్వతీపురం మన్యం జిల్లా సిపిఐ పార్టీ నాయకుల బృందం బుధవారం సంగం స్వగృహంకు వెళ్లి పరామర్శించారు. పరామర్శించిన వారిలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి తోట జీవన్న, జిల్లా కార్యవర్గ సభ్యులు బుడితి అప్పలనాయుడు, ఈ.వి నాయుడు, గరుగుబిల్లి సూరయ్య, పార్టీ సభ్యులు బొత్స మోహన్ వున్నారు.

ప్రభుత్వ ఉత్తర్వులు 23 ప్రకారం ఇళ్ల పట్టాల మంజూరు

జీకే వీధి తహసిల్దార్ టి రామకృష్ణ

విశాలాంధ్ర-జీకే విధి: అందరికీ ఇల్లు కార్యక్రమం మీద ప్రభుత్వం ఇల్లు లేని పేదలకు మూడు సెంట్ల స్థలంతో పాటు ఇళ్ల పట్టాలు మంజూరు చేసేందుకు తహశీల్దార్ కార్యాలయంలో అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని తహశీల్దార్ టి రామకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల గృహ నిర్మాణాల పథకాలలో దీనిలో లబ్ధిపొంది ఉండకూడదని మండలంలో ఎక్కడ ఇల్లు సొంత స్థలం కలిగి ఉండకూడని వారు దరఖాస్తు చేసుకుంటే ఇంటి ఇంటి స్థలం కేటాయించి ఇళ్ల పట్టాలు ఇస్తామని తహసిల్దార్ అన్నారు. ఇళ్ల పట్టాలు కోసం దరఖాస్తు చేసుకోవాలని తహసిల్దార్ టి రామకృష్ణ తెలిపారు. జీవో నెంబర్ 23 ప్రకారం ఇల్లు పట్టాలు మంజూరు చేస్తామని అందుకు తహశీల్దార్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని చెప్పారు. రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల వివరాలు వీఆర్వో లాగిన్ నుండి తహశీల్దార్ లాగిన్ కు పంపి పెండింగ్ లేకుండా చూసుకోవాలని తహశీల్దార్ సూచించారు. వీఆర్వో ల లాగిన్ ఉన్న రేషన్ కార్డులు,కుల,ఆదాయ ధ్రువ పత్రాలు పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు సరి చూసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ సీతారాం, రీ సర్వే డిటి దుమ్మంతి సత్యనారాయణ, వీఆర్వోలు పాల్గొన్నారు.

గిరిజనుల హక్కులు చట్టాల కోసం ఐక్యంగా ఉద్యమం..

ఆదివాసి జేఏసీ నాయకులు

విశాలాంధ్ర-గుమ్మలక్ష్మీపురం: గిరిజనుల హక్కులు, చట్టాలు పరిరక్షణకు ఐక్యంగా ఉద్యమించాలని ఆదివాసీ జేఏసీ నాయకులు, మాజీ ఎమ్మెల్యే కోలక లక్ష్మణమూర్తి పిలుపునిచ్చారు. ఆదివాసీలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గుమ్మలక్ష్మీపురంలో బుధవారం ఆదివాసీల ఆత్మగౌరవ ర్యాలీ, బహిరంగ సభ ఏర్పాటు చేశారు. ఎల్విన్ పేట నుంచి గుమ్మలక్ష్మీపురం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం వైటిసి వద్ద బహిరంగ సభ ఏర్పాటు చేశారు. ప్రభుత్వాలు ఉద్యోగాలు పేరు తో కాలయాపన చేస్తూ ఆదివాసీలను మోసగించే పనిలో ఉన్నాయి తప్ప వారి సంక్షేమం కనీసం పట్టించుకోవడం లేదన్నారు. అధికారంలోకి రాకముందు కూటమి ప్రభుత్వం నిరుద్యోగ గిరిజనుల కోసం ఎన్నో హామీలు ఇచ్చి తీర అధికారంలోకి వచ్చిన తర్వాత మెగాడిఎస్సి పేరుతో గిరిజనులకు తీవ్ర అన్యాయం చేసిందని అన్నారు. గిరిజనులకు వెన్నుముకగా ఉన్న జిఓ నెంబర్ 3ను రద్దు చేయడంతో డీఎస్సీలో గిరిజన నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు దక్కలేదన్నారు. ఏజెన్సీలో నూటికి నూరు శాతం ఉద్యోగ అవకాశాలు కల్పించే జిఓ నెంబర్ 3 కు ప్రత్యనమయంగా కొత్త జిఓ ను తీసుకువచ్చి గిరిజనులకు ప్రత్యేక డిఎస్సి తీసుకురావాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. 1/70 చట్టం పటిష్టంగా అమలు జరగడం లేదన్నారు. పాలక ప్రభుత్వాలు గిరిజనులకు హక్కులు ను పూర్తిగా నిర్వీర్యం చేసే దిశగా పాలన సాగిస్తుంది అనడంలో సందేహం లేదన్నారు. అనంతరం రిటైర్డ్ ఎస్ డి సి కొండగొర్రి ధర్మరావు మాట్లాడుతూ ప్రభుత్వం ట్రైబల్ అడ్వైజర్ కమిటీ ఏర్పాటుచేసి గిరిజనుల చట్టాలను తీర్మానం చేసి నాడే పటిష్టంగా అమలు జరుగుతాయి అన్నారు. ఏజెన్సీలో గిరిజనేతరులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తే గిరిజనుడు తీవ్రంగా నష్టపోతారని అన్నారు. సీఎం చంద్రబాబు అరుకు, పార్వతీపురం మన్యం జిల్లాలో ఎన్నికల సమయంలో వచ్చిన హామీలకు కట్టుబడి ఉండి డీఎస్సీలో గిరిజనులకు న్యాయం జరిగేలా చూడాలని కోరారు. 1/70 పటిష్టంగా అమలు జరపాలని, ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనులకే ఉద్యోగ అవకాశాలు ఇవ్వాలని, ట్రైబల్ అడ్వైజర్ కమిటీ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో . ఈ కార్యక్రమంలో రైట్స్ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు రోబ్బ లోవ రాజు, జిల్లా చైర్మన్ ఆర్.ఎస్. వరహాల దొర, జేఏసీ నాయకులు ఇంట్టికుప్పల రామకృష్ణ రావు, దుక్క సీతారాం, చంద్రశేఖర్, ఎంపిపి దినమయ్య, గుమ్మలక్ష్మీపురం సర్పంచ్ గౌరీ శంకర్రావు తదితరులు ఉన్నారు.

జీకే వీధి లో దేశవ్యాప్త సమ్మె విజయ వంతం

కేంద్ర బిజెపి ప్రభుత్వం తీసుకు వచ్చిన నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలి

విశాలాంధ్ర-జీకే వీధి : మండలంలో దేశవ్యాప్త సమ్మె ప్రజా సంఘాల పిలుపు మేరకు మండల కేంద్రం కూడలి జంక్షన్లో ర్యాలీ మానవహారం చేశారు ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి గడుతూరి సత్యనారాయణ, సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కాలికొండ ఎంపీటీసీ ఏ బుజ్జి బాబు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం బిజెపి తీసుకు వచ్చిన నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మికులు కాంట్రాక్ట్ కార్మికులు స్కీమ్ వర్కర్లు కు నెలకు 26000 కనీస వేతనం ఇవ్వాలని ఔట్సోర్సింగ్ స్థిర కాల ఉపాధి అప్రెంటిస్లు ట్రైనీలు ఇలా ఏ రూపంలో ఉన్నప్పటికీ పనిని తాత్కాలికంగా రద్దు చేయకూడదు కాంట్రాక్ట్ కార్మికులకు వెంటనే సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలి అసంఘటిత కార్మికులు వ్యవసాయ కార్మికులు సహా అన్ని వర్గాల ప్రజలకు సామాజిక భద్రత కల్పించాలి ఇంటిపైన నిర్మాణ కార్మికులు వలస కార్మికులు స్కీం కార్మికులు దుకాణ సంస్థల్లో పనిచేస్తున్న వారు లోడింగ్ అన్ లోడింగ్ కార్మికులు గెగ్గ వర్కర్లు స్టాల్ పాన్ కార్మికులు బీడీ కార్మికులు కల్లుగీత కార్మికులు పంచాయతీ కార్మికులు రిక్షా కార్మికులు ఆటో టాక్స్ డ్రైవర్లు మత్స్యకారులు ముఠా కార్మికులు తదితర వృత్తులలో ఉన్న వారిని నమోదు చేసుకుని వారికి పెన్షన్తో పాటు సమగ్ర సామాజిక భద్రత కల్పించాలి రుణమాఫీలు చేయాలని కార్మిక కర్షక సంఘాలు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి యూనియన్, ఆశ యూనియన్. మధ్యాహ్న భోజనం అధ్యక్షులు కార్యదర్శులు యూనియన్. పాల్గొన్నారు.

కార్మిక హక్కులు కాపాడాలి.. లేబర్ కోడ్ లు రద్దు చేయాలి

నినదించిన శ్రామిక వర్గం- సిటూ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ

విశాలాంధ్ర-ఎటపాక: లిపది గంటల పని విధానాన్ని ఉపసంహరించుకోవాలి, ఎనిమిది గంటల పని విధానాన్ని కొనసాగించాలి. స్కీం వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి. కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలి. కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలి. అసంఘటిత రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి. రవాణా రంగ కార్మికుల పట్ల శాపంగా మారిన బిఎన్ఎస్ చట్టాన్ని రద్దు చేయాలి. ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ ఆపాలి. నిర్మాణ రంగ కార్మికుల సమ్మె చట్టం 1996ను, వలస కార్మికుల సంక్షేమ చట్టం 1970 నీ పటిష్టంగా అమలు చేయాలి. ఎల్ఐసి పాలసీపై జిఎస్టి ని రద్దు చేయాలి. ఎల్ఐసి ఏజెంట్లకు భద్రత కల్పించాలి. వంటి పలు డిమాండ్ల పరిష్కరించాలంటూ సిఐటియు ఆధ్వర్యంలో ఎటపాక వై టి సి నుండి తాసిల్దార్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తహసిల్దార్ సుబ్బారావుకి అందించారు. ఈ ర్యాలీలో అంగన్వాడీ, ఆశా, మధ్యాహ్న భోజన కార్మికులు, వీఆర్ఏలు, భవన నిర్మాణ కార్మికులు, పెయింటర్స్, ఆటో యూనియన్, పోస్టల్ యూనియన్, ఎల్ఐసి ఏజెంట్స్ యూనియన్లు భాగస్వాములు అయ్యాయి. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మర్లపాటి నాగేశ్వరరావు, జిల్లా కమిటీ సభ్యులు ఐ వి, సిఐటియు మండల అధ్యక్షులు జీ హరనాథ్, సిఐటియు నాయకులు దేగల మాధవరావు, తోట శ్రీను, సిపిఎం నాయకులు పులుసు బాలకృష్ణ , ఆకిశెట్టి రాము, పొడియం రత్తమ్మ, సోయం వీరమ్మ, ఐద్వా జిల్లా కార్యదర్శి ఐ పద్మ పాల్గొన్నారు.



బీజెపి ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడదాం

కార్మిక, రైతు, వామపక్ష ప్రజా సంఘాల డిమాండ్

విజయవంతమైన 23వ సార్వత్రిక సమ్మె

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు కార్మిక సంఘాలు, కార్మిక, రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల మద్దతుతో సమ్మెకు కంకణం కట్టిన నేపథ్యంలో వివిధ రంగాలకు సంబంధించిన కార్మికులు, బ్యాంకు ఉద్యోగులు స్వచ్ఛందంగా బుధవారం సమ్మెలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్మిక, ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ దేశంలో పెట్టుబడిదారుల ప్రయోజనాల కోసం కేంద్ర బిజెపి ప్రభుత్వం కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్లు అమలకు ప్రయత్నం చేస్తుందని ఇది చాలా దుర్మార్గమని మండిపడ్డారు. గత ప్రభుత్వ విధానాలకు జాతీయ ప్రయోజనాల కు వ్యతిరేకంగా మోడీ ప్రభుత్వం విద్యుత్తు, రవాణా, బ్యాంకు, ఇన్సూరెన్స్, స్టీలు తదితర ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు కరిస్తుందని అందులో భాగమే విశాఖ స్టీల్ ప్రైవేట్ పరం కాకుండా గత మూడేళ్లుగా కార్మికులు అడ్డుకుంటున్నారని అన్నారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి టి జీవన్, సిఐటియు జిల్లా కోశాధికారి గొర్లి వెంకటరమణ, ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎం.కృష్ణమూర్తి, ఐఎఫ్టియు జిల్లా కార్యదర్శి ఎం.గోపాలం, యుసిసిఆర్ఐఎంఎల్ జిల్లా నాయకులు బి.నరిసింగరావు, ఏఐసిసిటియు జిల్లా కార్యదర్శి పి.భాస్కరరావు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఆర్.వేణు, రైతు కూలీ సంఘం నాయకులు ఎం.భాస్కరరావు, మున్సిపల్ వర్కర్స్ ఫెడరేషన్ యూనియన్ నాయకులు సి హెచ్.సింహాచలం, ఎన్.శంకర్రావు, అంగన్వాడి జిల్లా గౌరవ అధ్యక్షులు ఎం.ఉమామహేశ్వరి, గౌరీమణి, కె.రాజేశ్వరి, ఆశా, సిహెచ్.డబ్ల్యూ వర్కర్ల సంఘం నాయకులు ఎం.శివాని, పి.లక్ష్మి, వీఆర్ఏ సంఘం నాయకులు గోవింద, నిర్మల, ఫీల్డ్ అసిస్టెంట్ యూనియన్ నాయకులు ఎం.హరినాథ్, నిర్వాసితుల సంఘం జిల్లా కార్యదర్శి బంటు దాసు, గిరిజన సంక్షేమ సంఘం నాయకులు పాలక రంజిత్ కుమార్, ఐద్వా జిల్లా కార్యదర్శి రెడ్డి శ్రీదేవి, శ్రామిక మహిళా సంఘం జిల్లా కన్వీనర్ బి.లక్ష్మి, మధ్యాహ్న భోజనం సంఘం నాయకులు జి.తులసి, చిన్నమ్ములు, రైస్ మిల్లు కళాసి నాయకులు జి కృష్ణ, ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ నాయకులు టి.అఖిల్, కె.రాజు, ఎం.వెంకటరమణ, పి.రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

కార్మికులకు కీడు చేసే లేబర్ కోడ్ల ను రద్దు చేయాలి

ఇవి కార్మికులకు అన్యాయం చేసే కోడ్ లు.

సిఐటీయు జిల్లా నాయకులు ధనుంజయ్, చిరంజీవి

విశాలాంధ్ర-చింతపల్లి : కార్మికులకు నష్టం కలిగించే నాలుగు లేబర్ కోడ్ లను తక్షణమే రద్దు చేయాలని సిఐటియు జిల్లా నాయకులు పాంగి ధనుంజయ్ సాగిన చిరంజీవి లు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం దేశవ్యాప్త కార్మిక, ఉద్యోగ సంఘాల సమ్మె లో భాగంగా చింతపల్లి మండల కేంద్రంలో అన్ని రంగాల కార్మికులతో కలిసి సిఐటియు మండల కార్యదర్శి సాగిన చిరంజీవి ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం పాత బస్టాండ్ వద్ద ఏర్పాటు చేసిన మానవహారంలో పాల్గొన్న వారు మాట్లాడుతూ కేవలం కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేయటానికే లేబర్ కోడ్లను తీసుకువచ్చారని, కార్మిక లోకానికి ఆ కోడ్ల వల్ల తీవ్ర నష్టం తప్ప ఎటువంటి లాభం లేదని ఆరోపించారు. ఈ లేబర్ కోడ్ లు అమలు జరిగితే కార్మికులు తమ కష్టాన్ని తెలియజేసే హక్కు కూడా లేకుండా పోతుందని, అడిగే హక్కు సంఘం పెట్టుకునే హక్కు లేకుండా పోతుందని, నిరసన తెలియజేసే హక్కు ఉండదని, దానివల్ల కార్మికుల శ్రమను విచ్చలవిడిగా దోచేస్తారని ఆవేదన వ్యక్తం చేశారు. నరేంద్ర మోడీ కూటమి ప్రభుత్వానికి ప్రజలు ఓటు వేసి గెలిపించారు తప్ప కార్పొరేట్ కంపెనీలకు కాదని, ఈ ఓటు వేసిన వాళ్లలో కార్మికులు కూడా ఉన్నారని గుర్తు ఉంచుకోవాలని అన్నారు. నిజంగా కార్మికుల కోసం ఆలోచించే విధానాలే తీసుకొస్తే కార్మికుల కనీస వేతనాలు అమలు చేయాలని, కార్మిక చట్టాలు ప్రతిష్టంగా అమలు చేయాలని, కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు భద్రత కల్పించాలని అన్నారు. కార్మికులను అన్యాయం చేసే చట్టాలు తీసుకొస్తున్నారు తప్ప, కార్పొరేట్ కంపెనీల కార్మికులకు పీఎఫ్, ఈ ఎస్ ఐ, బోనస్ వంటి రాయితీలు ఎగ్గొడుతున్న కార్మిక చట్టాల ప్రకారం కనీసం చర్యలు కూడా తీసుకోవడం లేదని ఆరోపించారు. కార్మిక చట్టాలు అమలు చేసి కార్మికులకు కనీస వేతనాలు 26 వేల రూపాయలు ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించి, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్మికులకు అన్యాయం చేసే విధానాలు తీసుకొస్తే రాబోయే రోజుల్లో తీవ్ర పరిణామాలు ఎదుర్కోక తప్పదని హెచ్చరించారు. కార్యక్రమంలో అంగన్వాడి జిల్లా నాయకురాలు పెంటమ్మ , రాములమ్మ, ఆస్పత్రి స్వీపర్ల యూనియన్ నాయకులు ఈశ్వరరావు, మిడ్ డే మిల్ నాయకురాలు లక్ష్మి, ఆటో యూనియన్ అధ్యక్షుడు వెంకటరమణ, ఆశ, అంగన్వాడి కార్యకర్తలు, మధ్యాహ్న భోజన, పంచాయతీ పారిశుధ్య కార్మికులు, ఆసుపత్రిలో పనిచేసే స్వీపర్లు, బ్యాంకింగ్ రంగం ఉద్యోగులు, కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ కార్మికులు, ఆటో యూనియన్ సంఘాలు అధిక సంఖ్య లో పాల్గొని దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేశాయన్నారు.

సిఐటియు ఆధ్వర్యంలో భారీ ర్యాలీ

విశాలాంధ్ర-గుమ్మలక్ష్మిపురం: దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె నేపథ్యంలో బుధవారం గుమ్మ లక్ష్మిపురం లో సంపూర్ణంగా సమ్మె నిర్వహించి వివిధ రంగాల కార్మికులు సిఐటియు ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి బి వి రమణ మాట్లాడుతూ. కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన లేబర్ కోడ్లు కార్మికుల హక్కులను హరిస్తున్నాయని విమర్శించారు.. పెరుగుతున్నదరలకు అనుగుణంగా ప్రభుత్వ పథకాలలో పనిచేస్తున్న స్కీమ్ వర్కర్స్ కు కనీస వేతనాలు, ఉద్యోగ భద్రత కల్పించాల్సిన ప్రభుత్వం ఆ దిశగా ప్రయత్నం చేయకపోగా కార్మిక వర్గ పోరాటాలను అణిచేందుకే ఈ లేబర్ కోర్టులను తీసుకొచ్చిందని విమర్శించారు. ఈ లేబర్ కోడ్లు అమలు చేస్తే ఎనిమిది గంటల పని దినం 12 గంటలు పని దినంగా మారుతుందని, 300 మంది లోపు పనిచేస్తున్న సంస్థలలోని కార్మికులకు ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా నష్టపరిహారం చెల్లించకుండా తొలగించే హక్కు యాజమాన్యాలకు వస్తుందని దీనివలన కార్మికులు యొక్క ఉపాధి దెబ్బతినే ప్రమాదం ఉందని హెచ్చరించారు. మహిళా కార్మికులకు ఈ లేబర్ కోడ్లు పెను శాపంగా మారనున్నాయని తెలిపారు. కేంద్రం వివిధ రాష్ట్రాలతో చర్చలు జరుపుతున్న క్రమంలోనే మన రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం పని గంటలను పెంచేందుకు నిర్ణయించడం దుర్మార్గమైన చర్యని హెచ్చరించారు. నేటి సమ్మెతో అయినా కేంద్ర ప్రభుత్వం గుణపాఠం తెచ్చుకోవాలని తక్షణమే లేబర్ కోడ్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కనీసం పార్లమెంట్లో చర్చ జరుపకుండా లేబర్ కోడ్లను దుర్మార్గంగా అమలు చేయడం ప్రజాస్వామ్య దేశంలో సమంజసం కాదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ కే గౌరీశ్వరరావు, అంగన్వాడీ యూనియన్ కార్యదర్శి జి జ్యోతి, నాయకులు కస్తూరి, సత్యవతి, ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు నిర్మల, శ్రీ కన్య , సుశీల మధ్యాహ్న భోజన నిర్వాహకుల సంఘం నాయకులు ఆదమ్మ, గిరిజన సంఘం నాయకులు మండంగి రమణ , ఆడిట్, సన్యాసిరావు ఎస్ఎఫ్ఐ నాయకులు గంగారం, డివైఫ్ఐ నాయకుల సురేష్, యువజన సంఘం నాయకులు ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

కేసు కట్టడం లో మీన మేషాలు లెక్కిస్తున్న పోలీసులు

ఇరవై రోజులు కావస్తున్నా కేసు కోర్ట్ మెట్లు ఎక్కదు...పట్టుకున్న వాహనాలు ఇవ్వరు...

విశాలాంధ్ర-రంపచోడవరం : రంపచోడవరం డి ఎస్పీ సాయి ప్రశాంత్ కి రాబడిన విశ్వాసనీయమైన సమాచారం మేరకు రంపచోడవరం మండలం సీతపల్లి బాపనమ్మ గుడి సమీపంలో ని జీడిమామిడి తోట లో పేకాట శిబిరం పై జూన్ 21 శనివారం సాయంత్రం 7 గంటల సమయంలో దేవీపట్నం ఎస్ ఐ షరీఫ్ తన సిబ్బంది తో దాడి చేసి పేకాట ఆడుతున్న 11 పేకాట రాయుళ్ల తో పాటు 11 ద్విచక్ర వాహనాలు 45 వేల రూపాయలు నగదును స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటన కు సంబందించి రంపచోడవరం పోలీసులు కేసు నమోదు చేసామని రేపు కోర్ట్ లో ప్రవేశ పెట్టనున్నట్లు మీడియా కి సైతం సమాచారం ఇచ్చారు. దీనికి సంబందించి పలు పత్రిక ల లో వార్తలు సైతం ప్రచురితం అయ్యాయి. ఇప్పటికి వీరిని పట్టుకొని 19 రోజులు కావస్తుంది. ఈ ఘటన పై కేసు నమోదు చేశామని పోలీసులు చెప్పి 16 రోజులు కావస్తున్నా నేటికీ కోర్ట్ లో ప్రవేశ పెట్ట లేదు ? చిన్న పెట్టి కేసు కి ఇన్ని రోజులు ఎందుకు సమయం తీసుకుంటున్నారో ఎవరికీ తెలియదు. రైడింగ్ లో పట్టుబడిన వారి 11 ద్విచక్ర వాహనాలు వానకు తడుస్తూ ఎండ కు ఎండుతూ పోలీస్ స్టేషన్ ఆవరణలో మూలాన పడి ఉన్నాయి. పది రోజులు క్రితమే కోర్ట్ లో పెట్టడానికి అని చెప్పి వాహనాలు యజమానులు నుండి ఆధార్ కార్డు , వాహనాలు రికార్డ్ లు తీసుకున్నారు. ఈ కేసు పై ఏమైనా ప్రత్యేక దర్యాప్తు జరుగుతుందా ? ఈ పేకాట శిబిరం నిర్వహిస్తున్న నిర్వాహకులు కోసం ఏమైనా విచారణ జరుగుతుందా ? అంటే అది లేదు ఎందుకంటే నిర్వాహకులు రోజు ఏదేచ్ఛగా మళ్ళీ పేకాట లు ఆడించే పని లో ఉన్నారు. ఈ మొత్తం వ్యవహారం పై విసుగు చెందిన కొందరు వాహనాల యజమానులు రంపచోడవరం డి ఎస్పీ సాయి ప్రశాంత్ ని కలిసి నిర్వాహకులు వివరాలు వెల్లడించే అందుకు సిద్ధ పడినట్లు తెలుస్తుంది.